# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 283 | గురువారం 09-10 -2025 | పేజీలు : 12 | వెల-3




# నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి

**రాష్ట్రంలో ఆ మద్యం ఎక్కడా కనిపించకూడదు**

**తయారీదారులను ఏమాత్రం ఉపేక్షించొద్దు**

**మద్యంపై ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**పోలీసు, ఎక్సైజ్ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు**

2లో



# నేడు ఉత్తర కోస్తా, సీమలో భారీ వర్షాలు

2లో

**11నబంగాళాఖాతంలో అల్పపీడనం**

దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమరిన్ వరకు ఉపరితల ద్రోణి విస్తరించింది. ఇంకా సముద్రం నుంచి తేమగాలులు భూ ఉపరితలంపైకి వీస్తుండటంతో రాష్ట్రంలో అనేకచోట్ల బుధవారం ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. తిరుపతి జిల్లా దక్కిలిలో 8.4, అనకాపల్లి జిల్లా ఈ.మద్రిపాలెంలో 8, నెల్లూరు జిల్లా దగదర్తిలో 7.6, ఏలూరు జిల్లా కాకర్లమూడిలో 6.2, అల్లూరి జిల్లా అరకులో 6.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరో వారం రోజుల్లో నైరుతి రుతుపవనాలు నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశిస్తాయని, ఈ మధ్యకాలంలో వాతావరణ మార్పుల ప్రభావంతో తీవ్రమైన అనిశ్చితి నెలకొని ఉరుములు,

# నేడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన



**కాకినాడ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బారికేడ్లు**

**కాకినాడ కలెక్టరేట్‌లో సమావేశం**


**ఉప్పాడలో బహిరంగ సభ**

2లో



# జగన్ ఆటలు ఇక సాగవు..

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఫేక్ డ్రామా మరోసారి బెడిసికొట్టిందని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారంటూ కుట్ర పన్ని.. వైసీపీ అడ్డంగా దొరికిపోయిందని ఎద్దేవా చేశారు. చట్టం నుంచి దోషులెవరూ తప్పించుకోలేరని హెచ్చరిం చారు. కూటమి ప్రభుత్వంపై నిత్యం విషం చిమ్మడమే జగన్ పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు.



# సమరానికి సై



**నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్**

**రెండు విడతల్లో పరిషత్, మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

**తొలి విడతకు నేటి నుంచి 11వరకు నామినేషన్ల స్వీకరణ**

**15న ఉపసంహరణ.. 23న ఎన్నికలు..**

**రెండో విడతకు 13వ తేదీ నుంచి 15వరకు నామినేషన్లు**

**19న ఉపసంహరణ.. 27న ఎన్నికలు.. నవంబరు11న రెండు విడతల ఓట్ల లెక్కింపు**

**ఉమ్మడి జిల్లాలో 778 ఎంపీటీసీ, 74 జడ్పీటీసీ, 1,708 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు**

**తొలి విడతలో 37, రెండో విడతలో 38 మండలాల్లో ఎన్నికల నిర్వహణ**

**అక్టోబరు 17నుంచి నవంబరు 8వ తేదీ వరకు మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు**

2లో

స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లపై బుధవారం హైకోర్టులో వాదోపవాదాలు జరగగా, తుది తీర్పును గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో ఇప్పటికే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. గురువారం షెడ్యూల్ ప్రకారం జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రెండు విడతల్లో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనుంది. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది.

గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 75 మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరణ పర్వం మొదలు కానుంది.

## ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**

**నాగార్జున యూనివర్సిటీ వీసీగా వెంకటసత్యనారాయణరాజు**

**తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వీసీగా తాతా నర్సింగరావు**

**జేఎన్‌టీయూ, యోగి వేమన, ఆర్కిటెక్చర్ వర్సిటీలకు కూడా కొత్త వీసీలు**

రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను (వైస్ ఛాన్సలర్‌లను) నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## పాస్‌పోర్ట్ ఇచ్చేయండి... మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట

**మిథున్ రెడ్డి అమెరికా వెళ్లేందుకు మార్గం సుగమం**

**ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మిథున్ రెడ్డి**

**సానుకూలంగా తీర్పు ఇచ్చిన ఏసీబీ న్యాయస్థానం లిక్కర్ స్కాంలో అరెస్టయిన మిథున్ రెడ్డి**

2లో



రాజ్యసభ సభ్యుడు మిథున్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో భారీ ఊరట లభించింది. న్యూయార్క్ పర్యటన



# గో బ్యాక్...అంబుజా

**సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై తీవ్ర వ్యతిరేకత**

**కాలుష్య భయం....కదం తొక్కిన జనం**

**ప్రజాభిప్రాయ సేకరణ భగ్నం**

**వెనక్కి తగ్గిన అధికారగణం**

**సాయంత్రం మమ అనిపించేందుకు యత్నం**

**నాయకులు అంగీకరించకపోవడంతో వాయిదా**

-మిగతా2లో

కాలుష్య భయంతో ప్రజలు కదం తొక్కారు. కొత్త పరిశ్రమ ఏర్పాటుపై కన్నెర్ర చేశారు. బతుకులు నాశనం చేయవద్దంటూ నినదించారు. అధికారుల ఏర్పాట్లను భగ్నం చేశారు. చేయగలిగిందేమీ లేక అధికారులు ఉత్త చేతులతో వెనుతిరిగారు. ఇవీ...బుధవారం అంబుజా సిమెంట్స్ ప్రజాభిప్రాయ సేకరణ సభలో చోటుచేసుకున్న పరిణామాలు.

# పెట్టుబడుల ధమాకా



**రూ.87,520 కోట్లతో విశాఖలో ఏఐ డేటా సెంటర్**

**రాష్ట్రానికి తొలి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి**

**గూగుల్ అనుబంధ సంస్థ 'రైడెన్'కు రైట్‌రైట్**

**ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం**

**మొత్తం 1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం**

**వీటితో 67,218 మందికి ఉద్యోగావకాశాలు**

**ఐటీ, ఇంధన, ఫుడ్‌ప్రాసెసింగ్ ప్రాజెక్టులకు ఓకే**

**మహారాష్ట్రకు ముంబై ఒక్కటే.. మనకు 3 హబ్‌లు**

**విశాఖ, అమరావతి, తిరుపతి హబ్‌లపై ఫోకస్**

**3 ప్రాంతాలూ పారిశ్రామిక జోన్లుగా అభివృద్ధి**

**మంత్రి లోకేశ్ ప్రతిపాదన.. సీఎం సమ్మతి**

**శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి దాకా విశాఖ ఎకనామిక్ రీజియన్**

**ఉమ్మడి పశ్చిమ నుంచి ప్రకాశం వరకు ఇంకోటి**

**నెల్లూరు, సీమ జిల్లాలతో మరో జోన్**

2లో

# పెట్టుబడుల ధమాకా

నవ్యాంధ్రకు మొదటిసారి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) రానుంది. విశాఖలో భారీ స్థాయిలో రూ.87,520 కోట్ల పెట్టుబడితో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన కృత్రిమ మేధ డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇనోటెక్ చేసిన ప్రతిపాదనను రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో బుధవారం జరిగిన 11వ ఎస్ఐపీబీ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్‌రెడ్డి, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు పాల్గొన్నారు. దాదాపు మూడు గంటలు జరిగిన భేటీలో పెట్టుబడులకు సంబంధించి కీలక నిర?యాలు తీసుకున్నారు. రూ.1,14,824 కోట్ల పెట్టుబడులతో .. 67,218 మందికి ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. మహారాష్ట్రకు ముంబై ఒక్కటే ఎకనామిక్ హబ్‌గా ఉంటే.. మన రాష్ట్రానికి విశాఖపట్నం, అమరావతి, తిరుపతి మూడు ఎకనామిక్ హబ్‌లు ఉన్నాయని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఈ మూడు హబ్‌లను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సూచించారు. రాష్ట్రంలోని మూడు ఎకనామిక్ కారిడార్‌లనూ గ్రోత్ హబ్‌లుగా వినియోగించుకోవాలన్నారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే రాష్ట్రానికి వస్తున్న డేటా సెంటర్లు.. టెక్నాలజీ రంగంలో కీలక మలుపుగా అభివరి?ంచారు. విశాఖ పారిశ్రామికాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనామిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమలోనూ ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఈ భేటీలో ప్రతిపాదించారు. మూడు ప్రాంతాలనూ పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్నారు. ఈ సూచనలతో ముఖ్యమంత్రి ఏకీభవించారు. విశాఖ కేంద్రంగా శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి దాకా విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ప్రకాశం జిల్లా వరకూ మరో ఎకనామిక్ రీజియన్, తిరుపతి కేంద్రంగా నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో జోన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**ఆగ్రోప్రాసెసింగ్ హబ్‌గా సీమ** రాయలసీమలో ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీ, ఆటోమొబైల్ రంగ కారిడార్లు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా రాయలసీమ ఆగ్రోప్రాసెసింగ్ హబ్‌గా మారుతుందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీనికోసం ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**రంగాలవారీగా ఆమోదించిన పెట్టుబడులివీ..** విశాఖలో గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇనోటెక్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆమోదం. రూ.87,520 కోట్ల పెట్టుబడితో 200 మందికి ఉద్యోగావకాశాలు. రైడెన్ ఇనోటెక్ సంస్థకు సబ్సిడీ ధరకు విశాఖలో భూమి. ఆర్థిక, ఆర్థికేతర ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం. రాష్ట్రంలో ఏఐలో శిక్షణ కేంద్రం ఏర్పాటుకు రూ.140 కోట్ల పెట్టుబడితో ఇమేజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆమోదం. దీనిద్వారా 3,600 మందికి ఉద్యోగాలు. ఇంధన రంగంలో రూ.16,920 కోట్ల పెట్టుబడులకు పచ్చజెండా. ఇందులో అనంతపురంలో రూ.2,000 కోట్ల పెట్టుబడులతో 400 మెగావాట్ల ఏసీ/580 మెగావాట్ల డీసీ, 800 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ నెలకొల్పేందుకు ఆక్మే ఊర్జా వన్ సంస్థ చేసిన ప్రతిపాదనలకు ఆమోదం. 1,380 మందికి ఉద్యోగాలు. ఇదే జిల్లాలో రూ.2 వేల కోట్ల పెట్టుబడితో టాటా పవర్ రెన్యువబుల్స్ ఎనర్జీ లిమిటెడ్ 400 మెగావాట్ల ఏసీ, 560 మెగావాట్ల డీసీ సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం, 1,380 మందికి ఉద్యోగాలు. విజయనగరంలో రూ.12,905 కోట్లతో దుగ్గేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు చింతా గ్రీన్‌ఎనర్జీకి అనుమతి.ఆంపిన్ ఎనర్జీ ట్రాన్సిసన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలోరూ.15.10 కోట్లతో కర్నూలు, నంద్యాలలో 2.30 మెగావాట్లతో సోలార్, విండ్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు ఆమోదం. ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో రూ.1,200 కోట్ల పెట్టుబడులకు సమ్మతి.. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 2024–29 ఫుడ్‌ప్రాసెసింగ్ పాలసీ మేరకు ఆహార తయారీ ఉత్పత్తులను అందించేందుకు చేసిన ప్రతిపాదనలకు ఆమోదం. రూ.758 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాలను కల్పిస్తారు. ప్యాకేజ్డ్ ఫుడ్ తయారీ–విక్రయాల్లో రూ.208 కోట్ల పెట్టుబడికి గోద్రెజ్ ఆగ్రోవెట్‌కు గ్రీన్‌సిగ్నల్. సోయా ఉత్పత్తుల తయారీకి రూ.201 కోట్లతో ఎస్‌వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ చేసిన పెట్టుబడి ప్రతిపాదనకు ఆమోదం. అలాగే ఆహార ఉత్పత్తుల తయారీకి రూ.33 కోట్లతో ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ చేసిన ప్రతిపాదనకూ ఆమోదం. పర్యాటకంలో రూ.858 కోట్ల పెట్టుబడి.. 1098 మంది ఉద్యోగావకాశాలు. ఇందులో మెస్సర్స్ దసపల్లా అమరావతి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అమరావతిలో రూ.200 కోట్ల పెట్టుబడులతో నిర్మించే హోటల్ నిర్మాణానికి ఆమోదం. అరకు లోయలో రూ.55 కోట్లతో వీఎసకే హోటల్స్, రిసార్ట్స్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్. శ్రీకాకుళంలో రూ.83 కోట్ల పెట్టుబడితో లాడ్జి హోటల్ నిర్మాణానికి శ్రీవేంకటేశ్వర లాడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆమోదం. అమరావతిలో మెస్సర్స్ సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ.177 కోట్లతో హోటల్ నిర్మాణానికి అనుమతి.పారిశ్రామిక రంగంలో రూ.5,800 కోట్ల పెట్టుబడులు.

# నేడు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పర్యటన

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గురువారం కాకినాడ జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మే రకు ఆయన పర్యటన అధికారికంగా ఖరారైం ది. ముందుగా కాకినాడ కలెక్టరేట్‌లో జరిగే స మావేశంలో పాల్గొంటారు. అనంతరం ఉప్పా డలో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. గురువారంఉదయం8.15గంటలకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంనుంచి బయలుదేరి గన్నవరం ఎ యిర్‌పోర్టుకు వెళ్తారు. అక్కడినుంచి ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడినుంచి హెలి కాప్టర్‌లో కాకినాడలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ కు వస్తారు. అక్కడినుంచి ఉదయం 10గంటలకు కాకినాడ కలెక్టరేట్‌కు చేరుకుంటారు. కలెక్టరేట్‌లో ఉదయం 10గంటలనుంచి మధ్యా హ్నం 12గంటల వరకూ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీతో సముద్రంలో కాలుష్యం, నష్టపరిహా రం చెల్లింపు తదితర అంశాలపై నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. ఉప్పాడ ప్రాంత మత్స్యకారుల సమస్యలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అనంతరం కాకినాడలోని జీఆర్‌టీ హోటల్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటల వరకూ అక్కడే ఉంటారు. అక్కడ జనసేన నాయకులతో సమావేశమయ్యే అవకాశం ఉంది. అనంతరం పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్‌కు చే రుకుని హెలికాప్టర్‌లో కొత్తపల్లి మండలం ఉప్పాడ చేరుకుంటారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4.10గంటలవరకూ ఉప్పాడ సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనం తరం అక్కడినుంచి హెలికాప్టర్‌లో 4.45గం టలకు రాజమహేంద్రవరంఎయిర్‌పోర్టుకు చేరు కుని ప్రత్యేక విమానంలో గన్నవరం వెళ్లి అ క్కడినుంచి మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి వెళ్తారు. ఈ పర్యటన మొత్తం మత్స్య కార సంఘాల ప్రతినిధులతో సమావేశమై వా రిసమస్యలు తెలుసుకోవడంతోపాటు వాటిని ఎలా పరిష్కరించాలనే అంశంపై పవన్ ద ృష్టిసారిస్తారని, ఉప్పాడలో బహిరంగసభ ఏర్పా టుతో మత్స్యకారులకు భరోసా కల్పించేలా ఆయన ప్రసంగిస్తారని భావిస్తున్నారు.

**కలెక్టరేట్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు** 8 డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ పర్యటన నేపథ్యంలో ప్రాంగణంలో బారికేడ్లు ఏర్పాటు డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ కాకినాడ పర్య ట న నేపథ్యంలో భారీగా బలగాలను మోహరిస్తు న్నారు. కలెక్టరేట్‌లో గురువారం ఉదయం 10 గంటలకు ఆయన జిల్లా కలెక్టర్, మత్స్యకార ప్ర తినిధులు, అధికారులతో సమావేశం కానున్నా రు. ఈనేపథ్యంలో కలెక్టరేట్‌లో భారీగా బారికే డ్లు ఏర్పాట్లుచేశారు. కొంతకాలంగా యు.కొత్తప ల్లి మండలంలోని మత్స్యకారులు సముద్రంలో కాలుష్యం కారణంగా చేపలవేట సాగడంలేదని ఆందోళనలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ముం దు జాగ్రత్తగా కలెక్టరేట్‌వద్ద భారీగా బారికేడ్లు, పోలీసుబలగాలను మోహరిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ సమావేశానికి వెళ్లే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీచేసి పంపే అవకాశా లు ఉన్నాయి. కలెక్టరేట్ ప్రధాన ద్వారం దగ్గర నుంచి సమావేశం జరిగే వివేకానంద హాలు వ రకు ఒక ప్రత్యేకలైనులో సమావేశానికి హాజర య్యే మత్స్యకార సంఘాల ప్రతినిధులు, అధికా రులను పంపేందుకు ఏర్పాట్లుచేశారు. కలెక్టరే ట్‌కు వెనుకవైపు ఉన్న ద్వారాలను మూసివేసి పోలీసులు పహారా కాయనున్నారు. జిల్లాలో డి ప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్ల బందోబస్తును ఎస్పీ బిందుమాధవ్ ప్రత్యేకంగా సమీక్షించారు. పవన్ పర్యటించే అన్నిప్రాంతాలను బుధవారం ఆయన ప్రత్యేకంగా తనిఖీలు చేశారు. **ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్** డిప్యూటీ సీఎం పవనకల్యాణ్ పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ షాన మోహన బుధవారం పరిశీలించా రు. కాకినాడ కలెక్టరేట్‌లో సమావేశం జరిగే వి వేకానంద హాలుతోపాటు ప్రాంగణంలో ఏర్పా ట్లను తనిఖీచేశారు. పిఠాపురం నియోజకవర్గం లో పవనకల్యాణ్ పర్యటన ఏర్పాట్లు పరిశీలిం చిఅధికారులకు ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చారు.

# సమరానికి సై..

**రెండు విడతల్లో ఎన్నికలు..** ప్రభుత్వం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. గురువారం పరిషత్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 75 మండలాలు ఉన్నాయి. వీటిలో ములుగు జిల్లా మంగపేట మండలంలో ఎన్నికలపై కోర్టు స్టే ఉండటంతో అక్కడ మినహా మిగతా 74 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 12వ తేదీన నామినేషన్ల పరిశీన, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అలాగే రెండో విడతలో 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే 16వ తేదీన నామినేషన్ల పరిశీలన, 19వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 27 తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక సర్పంచ్ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడత 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 20వ తేదీన నామినేషన్ల పరిశీలన, 23వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 31న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిచించనున్నారు. 24వ తేదీన పరిశీలన, 27వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. నవంబరు 4వ తేదీన ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేయనున్నారు. మూడో విడత 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 28వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపట్టి, 31వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. నవంబరు 8వ తేదీన ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి, విజేతలను ప్రకటించనున్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్లను నవంబరు 11వ తేదీన చేపట్టనున్నారు. 75 జడ్పీటీసీ, 778 ఎంపీటీసీ, 1,078జీపీలకు ఎన్నికలు స్థానిక సంస్థల నోటిఫికేషన్ విడుదల కానుండటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. తొలుత పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 75 మండలాల్లో 778 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అయితే మలుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉండటంతో ఇక్కడ ఎన్నికలు నిర్వహించటం లేదు. 74జడ్పీటీసీ స్థానాలకే ఈసారి ఎన్నికలు జరుగనున్నాయి. అలాగే మంగపేట మండలంలోని 14ఎంపీటీసీ స్థానాలకు కూడా ఎన్నికలు లేకపోవటంతో 764 ఎంపీటీసీ స్థానాలకే ఎన్నికలు జరుగనున్నాయి. 1,708 గ్రామపంచాతీలు ఉండగా, మంగపేట మండలంలోని 55జీపీలు పోగా, 1,653 జీపీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. కోర్టు తీర్పు వచ్చిన తరువాత మంగపేట మండలంలోని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచులతో పాటు 14,786 వార్డులకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచులను కూడా ఎన్నిక చేయనున్నారు. మొత్తం 75 మండలాలు ఉండగా, తొలి విడతలో 37 మండలాలు, రెండో విడతలో 38మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

**బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తు ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీలకు 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. వీటికి 42శాతం బీసీ రిజర్వేషన్లు కలిపితే 69శాతం రిజర్వేష్లు అవుతుంది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకూడదని రెడ్డి జాగ ృతి నేతలు హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం జాగ ృతి నేతలు, ప్రభుత్వం తరుపున హైకోర్టులో వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా సాగిన వాదనల అనంతరం హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి తీర్పు వాయిదా వేసింది. అయితే ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం 10.30గంటలకు నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. దీంతో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికి. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తొలి రోజే పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు గురువారం నామినేషన్‌లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్, బీజేపీ నేతలు మాత్రం హైకోర్టు తీర్పు వచ్చే వరకు ఎదురుచూడాలని నిర?యించుకున్నారు.

# ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలక యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించడంతో పాలన, విద్యా కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి.

ఈ ఉత్తర్వుల ప్రకారం, గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి వెంకటసత్యనారాయణరాజు సమంతపుడిని, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తాతా నర్సింగరావును వీసీలుగా నియమించారు. అదేవిధంగా, కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి బి. జయరామిరెడ్డి, విజయనగరంలోని జేఎన్‌టీయూకు వి. వెంకటసుబ్బారావు, కడప యోగి వేమన విశ్వవిద్యాలయానికి రాజశేఖర్ బెల్లంకొండను వీసీలుగా నియమిస్తూ గవర్నర్ నిర?యం తీసుకున్నారు.రాష్ట్రంలోని ఈ కీలక విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. కొత్తగా నియమితులైన వీసీలు తమ అనుభవంతో ఆయా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి దోహదపడతారని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ నియామకాలతో వర్సిటీల పాలన, విద్యా కార్యకలాపాలు మరింత మెరుగుపడతాయని విద్యావేత్తలు భావిస్తున్నారు.

# నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి

రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీని ఏమాత్రం ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నకిలీతో ప్రజల ప్రాణాలు హరించే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అలాంటి మద్యం తయారీ కేంద్రాలుగానీ, తయారుచేసే వ్యక్తులు కూడా ఉండకూడదని స్పష్టంచేశారు. నకిలీ మద్యం వ్యవహారంపై పోలీసు, ఎక్సైజ్ శాఖలతో బుధవారం సచివాలయంలో సమీక్షించారు. ములకలచెరువు కేసులో ఇప్పటివరకూ 21 మందిని నిందితులుగా గుర్తించామని, అందులో ఇప్పటివరకూ 12 మందిని అరెస్టు చేశామని అధికారులు వివరించారు. ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్‌రావు లావాదేవీలు, వ్యాపారాలపై విచారణ చేస్తున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలో దొరికిన నకిలీ మద్యం వ్యవహారంలో 12 మందిని నిందితులుగా గుర్తించి, ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఎంకు వివరించారు. ములకలచెరువు వ్యవహారంపై రాజకీయ పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఈ సందర్భంగా సీఎం అన్నారు. నకిలీ మద్యం రాష్ట్రమంతటా ఉందంటూ ప్రజల్ని భయపెడుతున్నారని, ప్రతి మూడు సీసాల్లో ఒక నకిలీ అని ఫేక్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని మంత్రులు అర్థంచేసుకుని, ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆదేశించారు. నకిలీ మద్యం కారణంగానే అక్కడ చనిపోయారు, ఇక్కడ చనిపోయారు అంటూ ప్రచారం చేస్తున్నారని, ప్రతి ఆరోపణపైనా విచారణ జరపాలని అధికారులకు స్పష్టంచేశారు. అవసరమైతే మృతికి కారణాలను సైంటిఫిక్ విధానంలో తెలుసుకుని వాస్తవాలు వెల్లడించాలన్నారు. ఏది నిజమో చెప్పడంతో పాటు రాజకీయ కుట్రతో తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ మద్యంతో చనిపోయారని ఎవరైనా అంటే దానికి రుజువులు అడగాలని, తప్పుడు ప్రచారం అని తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మీడియాలోనైనా, సోషల్ మీడియాలోనైనా తప్పుడు ప్రచారం చేస్తే ఉపేక్షించవద్దన్నారు.

**వైసీపీ డ్రామాలు మర్చిపోవద్దు** 2019లో వివేకానందరెడ్డి హత్య కేసులో వైసీపీ ఆడిన డ్రామాలు మర్చిపోద్దని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం సూచించారు. ప్రజలను నమ్మించేందుకు వైసీపీ వాళ్లు చేసే తప్పుడు ప్రచారాలను మంత్రులు తిప్పికొట్టాలన్నారు. ఈ విషయంలో మరింత చురుగ్గా ఉండాలని సూచించారు. వైసీపీ గత చరిత్ర, రాజకీయ కుట్రలను ప్రజల్లో పెట్టి ఎండగట్టాలన్నారు. ప్రతి ఘటన, సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుండటంతో విమర్శలు చేయడానికి వైసీపీకి కారణాలు దొరకడం లేదని, అందుకే తప్పుడు ప్రచారాలతో రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీలన్నీ అమలుచేయడంతో వేరే కారణాలు దొరక్క వైసీపీ ఫేక్ ప్రచారాలను నమ్ముకుందన్నారు. ఏది మంచి, ఏది చెడో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గో బ్యాక్...అంబుజా

గంగవరం పోర్టుకు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో పెదగంట్యాడ వద్ద కణితి గెడ్డను ఆనుకొని అదానీ యాజమాన్యం అంబుజా సిమెంట్స్ కంపెనీ పెట్టాలని నిర?యించిన సంగతి తెలిసిందే. దీనిపై పెదగంట్యాడ ఉక్కు నిర్వాసితుల కాలనీలోని క్రీడా మైదానంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణకు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఏర్పాట్లు చేశారు. దీనికి సమీపంలోని 20 గ్రామాల ప్రజలు, ఉక్కు కార్మిక సంఘ నాయకులు తరలివచ్చారు. అందరి కంటే ముందు అక్కడకు సీపీఎం నాయకులు జగ్గునాయుడు, సీఐటీయూ నాయకులు కుమార్, స్టీల్ ప్లాంటు పరిరక్షణ కమిటీ కన్వీనర్ అయోధ్యరామ్, తదితరులు చేరుకుని ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారిని హార్బర్ ఏసీపీ కాళిదాసు గేటు వద్దనే కొద్దిసేపు ఆపేశారు. ఆందోళన చేయకుండా అభిప్రాయాలు చెప్పాలని లోపలకు అనుమతించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన స్థానికులు ముఖ్యంగా మహిళలు అదానీ గంగవరం పోర్టు యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోర్టు కాలుష్యం నుంచి కాపాడాలని తాము చాలాకాలంగా కోరుతుంటే పట్టించుకోకుండా, ఇప్పుడు మరో కాలుష్య పరిశ్రమ అంబుజా సిమెంట్స్‌ను ఎలా ఏర్పాటు చేస్తారంటూ ప్రశ్నించారు. 'గో బ్యాక్ అదానీ', 'గో బ్యాక్ అంబుజా'...అంటూ నినాదాలు చేశారు. 'పరిశ్రమలు..పెట్టుబడులు..ఉపాధి అవకాశాలు' అంటూ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వ పెద్దలకు ప్రజల ఆరోగ్యం పట్టదా?, ప్రాణాలు తీసే పరిశ్రమలు అనుమతిస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ ఆందోళన తీవ్రరూపం దాల్చింది. కుర్చీలను బయటకు విసిరేశారు. బారికేడ్లు తొలగించారు. చివరకు వేదికను కూడా కూల్చివేశారు. పోలీసులు కొందరు నిరసనకారులను ఆపే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

**వేదికకు దూరంగా అధికారులు** ప్రజాభిప్రాయ సేకరణకు జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ప్రొటోకాల్ డ్యూటీకి ఆర్‌డీఓ శ్రీలేఖ, ఏపీ పీసీబీ నుంచి ఈఈ ముకుందరావు, పెదగంట్యాడ తహశీల్దార్ అమల మైదానం వద్దకు వచ్చారు. అయితే ఆందోళన తీవ్రంగా ఉండడంతో పోలీసులు వారిని వేదిక వద్దకు రానీయలేదు. వెనుకనున్న తహశీల్దార్ కార్యాలయంలోనే ఉంచేశారు.

**వేదికపై అదానీ మనుషులు!** ప్రజాభిప్రాయ సేకరణ వేదికపై అదానీ గ్రూపునకు చెందిన వ్యక్తులు పెద్ద సంఖ్యలో మోహరించారు. జరుగుతున్న ఆందోళన అంతా ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌లో వీడియో ద్వారా తమ పెద్దలకు చూపించారు. వేదిక వద్దకు సీఐటీయూ నాయకుడు కుమార్ చేరుకొని నిరసన వ్యక్తంచేయగా ఆయన్ను పోలీసులతో బయటకు పంపించే వరకు అదానీ మనుషులు ఒప్పుకోలేదు.

**ఆర్‌డీఓ మాట వినని ఆందోళనకారులు** మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆర్‌డీఓ శ్రీలేఖ, పీసీబీ ఈఈ ముకుందరావుతో కలిసి మైదానంలోకి ప్రవేశించారు. మహిళలు, సీనియర్ సిటిజన్లు గుంపులు గుంపులుగా కనిపించగా వారితో మాట్లాడడానికి యత్నించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడానికి అవకాశం ఇవ్వాలని, అభిప్రాయాలు చెప్పాలని ఆమె నచ్చజెప్పడానికి యత్నించగా మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ఈ కార్యక్రమం రద్దు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని వారు స్పష్టంచేయడంతో చేసేది లేక ఆమె ఈఈతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలోకి వెళ్లిపోయారు.

**సీఎంఓ నుంచి ప్రాజెక్టుపై ఆరా** ఈ ఆందోళన, నిరసన అంతా టీవీ ఛానళ్లలో రావడంతో సీఎంఓ నుంచి విశాఖపట్నం అధికారులకు ఫోన్ చేసి, అంబుజా సిమెంట్ ప్రాజెక్టు వివరాలు అర్జంట్‌గా పంపాలంటూ కోరడం గమనార్హం. దీంతో అధికారులు అప్పటికప్పుడు వివరాలు పంపించారు. **మమ అనిపించేందుకు మంతనాలు** అంబుజా సిమెంట్స్ ఏర్పాటుకు ఏదో విధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయడానికి అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఆందోళన మధ్యాహ్నం ఒంటి గంటకే ముగిసిపోగా అధికారులు సాయంత్రం ఆరు గంటల వరకు పెదగంట్యాడలోనే ఉన్నారు. అదానీకి అనుకూలమైన వారితో చిన్న సమావేశం ఏర్పాటుచేసి, అభిప్రాయాలు తీసుకొని మమ అనిపించాలని యత్నించారు. మరోవైపు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ స్థానిక రాజకీయ పార్టీల నాయకులను సాయంత్రం ఐదు గంటలకు పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించుకొని చర్చలు జరిపారు. ప్రజలు పరిశ్రమను వ్యతిరేకించినా, అంగీకరించినా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం అనివార్యమని, దీనికి సహకరించాలని కోరారు. అందరికీ అంగీకారమైతే అక్కడికక్కడే అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెప్పారు. దీనికి సదరు నాయకులు అంగీకరించలేదు. అయితే ఈ నెలాఖరులోగా తేదీని ఖరారు చేస్తామని, అప్పుడు అంతా వచ్చి అభిప్రాయాలు చెప్పాలని, ఆందోళన చేయవద్దని జేసీ సూచించారు.

## పాస్‌పోర్ట్ ఇచ్చేయండి...
## మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టులో ఊరట

ఏపీ లిక్కనిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. కొన్ని షరతులకు లోబడి ఆయన పాస్‌పోర్ట్‌ను తిరిగి జారీ చేయాలని ఆదేశిస్తూ బుధవారం కీలక తీర్పు వెలువరించింది.ర్ స్కాం కేసుకు సంబంధించి అరెస్టయిన సమయంలో మిథున్ రెడ్డి తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సమర్పించాల్సి వచ్చింది. అప్పటి నుంచి అది కోర్టు ఆధీనంలోనే ఉంది. అయితే, తాను అత్యవసరంగా న్యూయార్క్ వెళ్లాల్సి ఉన్నందున పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని అభ్యర్థిస్తూ ఆయన ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, మిథున్ రెడ్డి వాదనలతో ఏకీభవించింది. ఆయన విదేశీ పర్యటనకు అనుమతిస్తూ, పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో విదేశాలకు వెళ్లే ముందు తప్పనిసరిగా కోర్టు అనుమతి తీసుకోవాలని, దర్యాప్తు సంస్థల విచారణకు పూర్తిగా సహకరించాలని స్పష్టమైన షరతులు విధించినట్టు తెలుస్తోంది.

## నేడు ఉత్తర కోస్తా, సీమలో భారీ వర్షాలు

పిడుగులు సంభవిస్తున్నాయని వాతావరణ అధికారి ఒకరు తెలిపారు. ఈనెల పదో తేదీన ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, దాని ప్రభావంతో 11న అల్పపీడనం ఏర్పడనున్నట్టు పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్, ఒడిశాల్లో వర్షాలు కురుస్తాయని, ఉత్తరకోస్తాలోనూ కురిసే అవకాశం ఉందని తెలిపారు. కాగా, రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్ర, రాయలసీమలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. గురువారం అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# ప్రధాన మంత్రి పర్యటన సందర్భంగా

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు... మంగళవారం నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద ఏర్పాటు చేస్తున్న పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. 11 ప్రదేశాల్లో పార్కింగ్ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ఆ ప్రదేశాలను పరిశీలిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణం, బ్యారికేడింగ్, బహిరంగ సభకు వచ్చేందుకు వీలుగా కనెక్టివిటీ రోడ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు...మెయిన్ వెన్యూ, గ్రీన్ రూమ్స్, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పబ్లిక్ మీటింగ్, పార్కింగ్, హెలిప్యాడ్, అవసరం ఉన్న తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... అనంతరం నన్నూరు గ్రామ సచివాలయంలో జిల్లా వైద్యాధికారులతో చర్చించారు. 11 పార్కింగ్ ప్రాంతాల్లో 2 బేసిక్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సును ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ క్యాంప్ లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు.. బహిరంగ సభ ప్రదేశంలో విఐపి ల కొరకు 10 పడకల హాస్పిటల్, ప్రజల కొరకు 20 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు.. హెలిప్యాడ్ మరియు ఓర్వకల్లు పిహెచ్సి ల వద్ద స్పెషలిస్ట్ డాక్టర్స్, ఎమర్జెన్సీ మెడికల్ టీమ్, మందులు, స్ట్రెచర్, వీల్ చైర్, అవసరమైన మెడికల్ పరికరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు..అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, ఎటువంటి లోపాలు ఉండకూడదని తప్పవని కలెక్టర్ ఆదేశించారు.

కలెక్టర్ ఏర్పాట్లపై సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ తో చర్చించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రమణ్యం, డిపిఓ భాస్కర్, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు....

# విలువలతో కూడిన విద్య విద్యార్థులకు అవసరం.



**విద్యకు కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు పెద్ద పీఠ**

**కేంద్రీయ విద్యాలయంలో సీటు వచ్చిందంటే అదృష్టవంతులు.**

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**పల్లె వెలుగు డోన్. అక్టోబర్ 08 .** నేటి తరం విద్యార్థులకు భారతీయ సంస్కృతీ, సంప్రదాయ విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అని, కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు సీటు వచ్చిందంటే వారి పిల్లలు అదృష్ట వంతులని, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన నిధులు కూడా అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.బుధవారం నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో నూతన కేంద్రీయ విద్యాలయ తరగతులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యపట్ల ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు తీసుకెళ్లుతున్నారని, కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు అధిక నిధులు రాబట్టేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.ఎక్కడ సమస్య ఉన్నా అక్కడికి ప్రిన్సిపాల్ ను బదిలీ చేసి ఆ మంచి కార్యక్రమం పూర్తి చేసేలా ప్రభుత్వం బాధ్యత అప్పగిస్తుందని, మూడు సమస్యలు తొలగించి నాల్గవ బాధ్యత డోన్ కేంద్రీయ విద్యాలయం అప్పగించడంతో ఎన్నో సమస్యలు ఉన్నా తక్కువ సమయంలో వాటిని పూర్తి చేసి నేడు డోన్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభం కావడానికి శ్రమించిన ప్రిన్సిపాల్ ఎం. మాలిక్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి అనడంతో హార్షధ్వనాలు మొగాయి.ఎవరో తెచ్చింది కాదని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా ఉన్న చోట, ప్రతి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగానే నంద్యాలలో ఏర్పాటు చేయాల్సిన ఈ విద్యాలయం డోన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కేంద్రం నంద్యాలలో కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అధికంగా ఉండడంతో మరో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వంను కోరగా మంజూరుకు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.కేంద్రీయ విద్యాలయంలో చదువుకునేందుకు చాలా పోటీ ఉందని, ఇక్కడ సీటు వచ్చిందంటే మీ పిల్లలు ఎంతో అదృష్టవంతులని, వారు ఇక సెటిల్ అయినట్లేనని, తల్లిదండ్రులు నిచ్చింతగా ఉండొచ్చాన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే సిలబస్ తో ఇక్కడ విద్య అందుతుందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ అయ్యేప్పుడు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఒకే సిలబస్ తో కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన ఉంటుందనీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇక్కడ ఉంటుందన్నారు. హిందీ చదవడం, వ్రాయడం నేర్చుకున్న విద్యార్థులు దేశంలో ఎక్కడైనా రానించగలరని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తాను పార్లమెంటరీ విద్యా సలహా కమిటీ సభ్యురాలుగా ఉన్నానని, ఈ అవకాశం ఉపయో గించుకొని రాష్ట్రానికి, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యకు ఎక్కువ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తానన్నారు. డోన్ కేంద్రీయ విద్యాలయంలో చదువుకునే విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలని, ఏ అవసరం వచ్చిన తనకు ఫోన్ ద్వారా కలిసి సమస్య పరిష్కారించుకోవాలని, విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్ డి ఓ కె. పి. నరసింహులు, డోన్ అర్బన్ సి ఐ ఇర్ఫాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.





## కర్నూలులో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి: విద్యార్థులకు జీఎస్టీ అవగాహన, మధ్యాహ్న భోజనంపై ఆగ్రహం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు పట్టణంలోని బీ క్యాంపు జూనియర్ కళాశాల మరియు వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో గురువారం (లేదా మీరు పేర్కొనదలిచిన రోజు) "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు లివస్తు సేవల పన్ను (జీఎస్టీ)లిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే, అసెంబ్లీ కమిటీ చైర్ పర్సన్ గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె విద్యార్థులకు జీఎస్టీ గురించి వివరించి, దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం, ఎమ్మెల్యే చరిత రెడ్డి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె కళాశాలల్లో ఉన్న వసతుల గురించి ప్రిన్సిపాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి, వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం సౌకర్యాల గురించి వాకబు చేశారు.ఈ తనిఖీలో మధ్యాహ్న భోజనం సరిగ్గా లేకపోవడం, కంది పప్పు సరిగా ఉడకకపోవడం, బియ్యం కూడా ఉడకకుండా ఉండటం గమనించి ఎమ్మెల్యే చరిత రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్‌పై ఆమె మండిపడ్డారు. ఈ సమస్యను వెంటనే జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహబూబ్ భాష , వొకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ నాగస్వామి నాయక్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సరళ , ఉపాధ్యాయులు శేఖర్ తో పాటు కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అద్దె బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి.

**ఆర్టీసీ ఉద్యోగులకు ప్రయాణికులు నుండి రక్షణ కల్పించాలి.**

**దాడి ఘటనలపై మెతక వైఖరి విడనాడాలి**

**ప్రజలకు అవగాహన కల్పించాలి. సిఐటియు డిమాండ్.**

**మెరుపు సమ్మె పాల్గొన్న హైర్ బస్ డ్రైవర్లు, నిలిచిన వందలాది బస్సులు.**

**పల్లె వెలుగు నంద్యాల.** కడప జిల్లా లో ఆళ్లగడ్డ డిపోకు హెయిర్ బస్ డ్రైవర్ మహమ్మద్ పై చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి మరొక్కసారి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని బస్ స్టేషన్ల బస్సులను నిలిచి మెరుపు సమ్మెలో ముందలాదిమంది డ్రైవర్లు పాల్గొనడం జరిగిందని ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ ఉద్యోగులందరికీ రక్షణ కల్పించాలని, ప్రయాణికులు సమయమనంతో తమ గమ్యస్థానాలకు చేరేలా జాగ్రత్తలు పాటించాలని, సిఐటియు ఆధ్వర్యంలో మెరుపు సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, పట్టణ కోశాధికారి పి వెంకట లింగం లతోపాటు యూనియన్ నాయకులు రాజశేఖర్,మధు వీరితో వీరితోపాటు 70 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరిగిందని ఆ పథకాన్ని సీఐటీయూ గా స్వాగతిస్తున్నామని అయితే ఆ రోజు నుంచి డ్రైవర్లకు, కండక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని రాష్ట్రంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయని నిన్న కడప జిల్లా కొవ్వూరు సమీపంలో హైర్బస్సు లో అప్పటికే 72 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని, నిలబడే అవకాశం కూడా లేదని అందుకు వెనక బస్సుకు రావాలని డ్రైవరు తెలియజేసి బస్సు ఆపకుండా ముందుకు వెళ్లడంతో కొంతమంది ప్రజలను సమీకరించి వెంటపడి బస్సును ఆపి మహమ్మద్ అనే డ్రైవర్ పై దాడి చేసి తల పగలగొట్టడం చాలా దుర్మార్గమైన చర్య అని తెలిపారు . రాష్ట్రంలో ఇటువంటి ఘటన జరగడం వలన డ్రైవర్లు,కండక్టర్లు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ప్రయాణికులకు ఏ ఇబ్బందులు కలిగిన అధికారులకు ఫోన్ చేయడం మంచిదే అయితే డ్రైవర్లకు, కండక్టర్లకు రక్షణ కల్పించడం కూడా ప్రధానమైన అంశం అని ఒక సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పై ప్రయాణికులు ఈ విధంగా దాడులకు పాల్పడుతుంటే వారిపైన కఠిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో రోజురోజుకు మరింత పెరుగుతున్నాయని ప్రజలకు డ్రైవర్ల పైన, కండక్టర్ల పైన దాడులకు పాల్పడితే శిక్షలు పడేలా జైలుకు వెళ్లేలా చట్టం ఉందని అటువంటి చట్టాన్ని అమలు చేయకపోవడం వలన ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇప్పటికైనా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రతి ఆర్టీసీ బస్టాండ్ లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రతి బస్సుకు స్టిక్కర్ లేదా రాతపూర్వక హెచ్చరిక గుర్తుచేసేలాగా రాయించాలని అన్నారు. ప్రయాణికులు కూడా కొంత ఆలస్యమైనా తమ గమ్యస్థానం చేరేలాగున పూర్తిగా నిండిన బస్సులలో కాకుండా వెనుక బస్సు కోసం సమయం కేటాయించుకునే లాగున ప్రజలు ఆర్టీసీ ఉద్యోగులకు సహకరించాలని ప్రస్తుతం ఉన్న స్విచ్వేషన్ లో ఆన్లైన్ ట్రాన్సాక్షన్, టికెట్ ఇచ్చే సమయం పెరిగిపోతుందని అందుకు సహకరించేలాగున ప్రయాణికులు ఉండాలని అన్నారు. ఇలాంటి ఘటనలు అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని దాడి చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకునేంతవరకు సమ్మె విరమించేది లేదని తెలుపడంతో ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా సిఐటియు నాయకులతో, కార్మికుల తో చర్చించి ప్రజలకు అవగాహన కల్పించేలాగున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని, ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా మేమే దాడి చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్టు అయ్యేలాగున చర్యలు తీసుకుంటామని, అదే విధంగా ప్రజలు కూడా ఆర్టీసీ ఉద్యోగులకు సహకరించి సంస్థ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు.




## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి దంపతులు

హైకోర్టు మాజీ న్యాయమూర్తి శేషశయనారెడ్డి దంపతులు బుధవారం సొంత గ్రామమైన టంగుటూరు చేరుకొని గ్రామ దేవత పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు.వీరి సతీమణి జస్టిస్ ప్రవీణ ప్రస్తుత తెలంగాణ మానవహక్కుల సంఘం సభ్యులుగా ఉన్నారు. బుధవారం వీరు టంగుటూరు పెద్దమ్మతల్లి ఆలయం చేరుకోగానే అక్కడి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు రామ గంగిరెడ్డి వారికీ స్వాగతం పలికి వారిచే అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేయించారు.

# బాబు షూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమం





## గ్రామ అనుబంధ కమిటీలు ఏర్పాటు,,,,

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 8** గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ, మరియు గ్రామ అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అనుబంధ కమిటీలు చేసి ప్రతి కార్యకర్తను ఒక సైనికులుగా పని చేయాలని ఈ అనుబంధం కమిటీల ముఖ్య ఉద్దేశం

**గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బుట్టా రేణుక** బుట్టా రేణుక మాట్లాడుతూ,నేడు చంద్రబాబు ఇచ్చే ప్రతి హామీ కూడా ఒక షూరిటీ లేని గ్యారంటీ, మోసం గ్యారంటీ అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు గ్యారంటీల పేరిట మోసం చేస్తున్న టీడీపీ నాయకత్వాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు తక్షణమే ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకునే వాళ్ళని,ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు నష్టపోయిన కూడా పట్టించుకునే నాధుడే లేడని,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా,అరకొర చేసి సూపర్ సక్సెస్ అని మీటింగ్ లు పెట్టుకోవడం అది మీ ప్రభుత్వానికే చెల్లుబాటని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మొత్తం అమలు చేసిన మేము చెప్పుకోలేకపోయామని, మీరు అర కొర పథకాలు అందజేసి చెప్పుకోవడంలో గొప్ప అని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం తీసుకున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివ ృద్ధి పథకాలు ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని,మా మాజీ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీకి అమలకు గ్యారంటీ ఉంది, కానీ బాబు గారికి మోసం గ్యారంటీ మాత్రమే ఉంది" అని ఆమె ఎద్దేవా చేశారు. మురారి రెడ్డి , క ృషా? రెడ్డి , కాశీ విశ్వనాథ రెడ్డి ,బందే నవాజ్ ,దొరబాబు ,నరసన్న ఆచారి మాట్లాడుతూ ఇటీవల రోజుల్లో వెలుగులోకి వచ్చిన లిక్కర్ స్కామ్ కూటమి ప్రభుత్వ అసలు ముఖాన్ని బయటపెడుతుందన్నారు. ప్రజల సమస్యలపై ద ృష్టి పెట్టకుండా,కూటమి నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మద్యం కుంభకోణాల్లో మునిగిపోయారని మండిపడ్డారు.మొన్న పోలీసులకు పట్టుబడిన లిక్కర్ సరఫరా రాకెట్‌లో ఉన్న సంబంధాలు ఎవరికి దారి తీస్తున్నాయో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో మద్యం నియంత్రణ, మహిళల భద్రత, కుటుంబ సమాజ విలువలకు ప్రాధాన్యత ఇవ్వగా కూటమి ప్రభుత్వం వచ్చి అవినీతి, అక్రమ లాభాలు, రహస్య ఒప్పందాల దారిలో నడుస్తోందని ఆరోపించారు.వైయస్ జగన్ ప్రభుత్వం మాదిరిగా పారదర్శకతతో పనిచేయడం కూటమి నేతలకు సాధ్యం కాదని, ప్రతి రోజూ బయటపడుతున్న స్కామ్‌లు వారి "నైతిక పతనానికి" నిదర్శనమని,రాష్ట్ర ప్రజలు ఈ లిక్కర్ స్కామ్‌ను గమనించి, కూటమి ప్రభుత్వ అవినీతి పాలనకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మురారి రెడ్డి ,గోనెగండ్ల మండల అధ్యక్షులు కేవీ క ృషా?రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బందే నవాజ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు దొరబాబు,రాష్ట్ర సాంస్క ృతి విభాగం నాయకులు కాశీవిశ్వనాథ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చికెన్ రాజా,అల్లా బకాష్, పుట్టపాశం గంగాధర్, అగ్రహారం సర్పంచ్ రంగారెడ్డి, ఎంపిటిసి జైపాల్ రెడ్డి,పెద్ద మర్రి వీడు నాయకులు నరసన్న ఆచారి, గోనెగండ్ల మండలం బీసీ సెల్ అధ్యక్షులు ధనుంజయ్,గ్రామ అధ్యక్షులు కిష్టన్న గౌడ్,మాజీ సర్పంచ్ దేవేంద్ర,వెంకన్న గౌడ్, గజేంద్ర గౌడ్,మండలడాక్టర్ విభాగం నాయకులు కరీం,దరగల రఫీ, సచివాలయం కన్వీనర్ సుభాన్, కే లోకేష్,మురువణి నాగేష్,ఈ సురేష్ గౌడ్, కుమ్మరి తిమ్మప్ప, కేశన్న,రంగన్న, మండల బీసీ సెల్ నాయకులు నబి, మహబూబ్ బాషా, శిక్షావలి, పెద్దయ్య, లింగన్న, రామలింగప్ప, మాల తిమ్మప్ప,లింగమయ్య,ప్యాకెట్, వెంకటేశు పాల్గొన్నారు.






# లక్ష్మాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

## ఎస్ ఎస్ ట్యాంక్ కాంట్రాక్టర్ పై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం.



**పల్లె వెలుగు నందికొట్కూర్.** కలుషిత నీరు తాగి రోగాల భారినపడితే ఎవరు బాద్యులనీ, సమ్మర్ స్టోరేజ్ ను శుభ్రం కూడా చేయలేరా, చేత గాకపోతే తప్పుకోండి, పనిచేసే వారు వస్తారు అంటూ సంబంధిత కాంట్రాక్టరుపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం లక్ష్మా పురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పగిడ్యాల మండలం, జూపాడుబంగ్లా మండలం గ్రామాలకు, వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టి ఈ రెండు మండలాల ప్రజలకు అంకితం చేస్తే ప్రజలకు మంచినీళ్లు సదుపాయం కల్పించకుండా నిధులు దుర్వినియోగం చేస్తూ స్టోరేజ్ ట్యాంక్ శుభ్రంగా లేకుండా వాటర్ సరిగా ఫిల్టర్ చేయకుండా పంపిణీ చేస్తే ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. కాంట్రాక్టర్ తో చర్చించి నీటిని సరిగ్గా శుద్ధి చేసి ప్రజలకు దాహార్తిని తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఈ నీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడగ జంగం సిరిగిరి సుజాత, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఎంపీ వెంట పాల్గొన్నారు.

# గ్రామ దేవత గుడి నిర్మాణానికి విరాళాలు



**ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 08**మండల పరిధిలోని గణేకల్లు గ్రామ బంగారమ్మ అవ్వ గుడి నిర్మాణం కోసం బుధవారం తమ వంతు సాయంగా ఆదోని సీనియర్ నాయకుడు కొంక ఉమాపతి నాయుడు 51,116 రూపాయలు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మారుతి నాయుడు 51,116రూపాయలు తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ రంగస్వామి నాయుడు 15,000 రూపాయలు సాయి భారతి స్కూల్ యజమాని బోయ దుర్గేష్ 30,000 రూపాయలు రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ ఆరెకలు రామక ృష? 5000 రూపాయలు ఆదోని టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బోయ తిమ్మప్ప 10,000 రూపాయలు తెలుగుదేశం పార్టీ నాయకుడు బాబు నాయుడు 10,000 రూపాయలు కపటి మాజీ సర్పంచ్ మాధవ 2500 రూపాయలు గణేకల్లు బంగారమ్మ అవ్వ గుడి నిర్మాణానికి గ్రామ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాళ్లకి వాళ్ళ కుటుంబానికి గణేకల్లు బంగారమ్మ అవ్వ ఆశీస్సులు ఉండాలని తెలిపారు.



# స్వర్గధామం నందు 1000 పూల మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల స్థానిక భీమవరం రస్తాలో ఉన్న స్వర్గధామం నందు 1000 పూల మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని మొక్కలు నాటారు అలాగే పోయిన సంవత్సరం దసరాకి మంత్రి ఫరూక్ చేతుల మీదుగా నాటిన నాలుగువేల పూల మొక్కలు ఈరోజు ఒక అందమైన బ ృందావనంగా తీర్చిదిద్దబడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దుర్భరమైన పరిస్థితుల్లో పబ్లిక్ టాయిలెట్స్ గా వాడుకునే స్మశానవాటికలను నవనిర్మాణ సమితి ఒక ఆహ్లాదకరమైన పరిశుభ్రమైన స్మశాన వాటికలుగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు . ఈ స్వర్గధామం రాయలసీమలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జడ్చర్ల పట్టణాల నుంచి కూడా వచ్చి స్వర్గధామాన్ని ఏ విధంగా నిర్వహించేది తెలుసుకొని పోవడం నంద్యాల స్వర్గధామం యొక్క క ృషిని అభినందించదగ్గ విషయం అన్నారు . అంతేకాకుండా ఇందులో పనిచేస్తున్న స్వర్గధామం సేవకులు కూడా ఎవరిని ఇబ్బంది పెట్టకుండా అన్ని సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వర్గ ధామం అధ్యక్షులుగా డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఇంకా కొన్ని వసతులు ఈ స్వర్గధామం లో చేయవలసిన అవసరం ఉంది దానికోసం ఆర్థిక వనరుల అవసరం ఉందని చెప్పడం జరిగింది.ఇంకొక వెకుంఠ ఒక వైకుంఠ రథం ఇంకా కావలసిన అవసరముంది. అలాగే నంద్యాల చుట్టుపక్కన గ్రామాలకు కూడా స్వర్గధామం సేవలను ఇవ్వడానికి మేము రెడీగా ఉన్నాము అని చెప్పడం జరిగింది . అనంతరం మంత్రి ఫరూక్ గారి చేతుల మీదుగా స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , నెరవాటి సత్యనారాయణ , ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున , పబ్బతి వేణు , గెలివి రామక ృష?, సి. రాజశేఖర్, కొమ్మ హరి, సముద్రాల పాండురంగయ్య, బొగ్గరపు సత్యనారాయణ, బాబురావు, చిత్తలూరు రాంప్రసాద్, నెరవాటి మధు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.






# రెడ్‌క్రాస్ సమాజ సేవా విస్తరణ దిశగా కొత్త కమిటీ అడుగులు.

## రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నిక.

**పల్లె వెలుగు నంద్యాల.** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఏజీఎం సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఇన్చార్జ్ రెడ్ క్రాస్ చైర్మన్, డిఆర్ఓ రాము నాయక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా ఏజీఎం సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు రెడ్ క్రాస్ కార్యకలాపాలను బలోపేతం చేయడం, సమాజ సేవలను విస్తరించడం లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులను, విద్యాసంస్థల ప్రతినిధులను చేర్చి కొత్త కమిటీని రూపుదిద్దారన్నారు. అలాగే, కొంతమంది పట్టణ ప్రముఖులను ఎక్స్–ఆఫీషియో సభ్యులుగా చేర్చనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రెండవసారి చైర్మన్‌గా దస్తగిరి పర్ల ఎన్నికవగా, వైస్ చైర్మన్‌గా డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారిగా డి. నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మేనేజ్మెంట్ కమిటీలో డాక్టర్ ఆరిఫా భాను, డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ నెరవాటి అరుణకుమారి, ఉస్మాన్ భాష, పేరుసోముల నరసింహమూర్తి, తెలకపల్లి రాధాక ృష?య్య, శ్రీశైలం నాగశేషయ్య, యాకూబ్ తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర కోశాధికారి రామచంద్ర రాజు అబ్జర్వర్‌గా హాజరయ్యారు. కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కే.జీ. గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ ప్రస్తుత జిల్లా సెక్రటరీ మరియు కలెక్టరేట్ ఏఓ శుభకర్, జిల్లా కోఆపరేటివ్ డివిజన్ అధికారి (ఎన్నికల అధికారి) జానకిరాముడు, సబ్ రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ, "గౌరవ జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించే దిశగా క ృషి చేస్తాం. ప్రతి కాలేజీ, ప్రతి పాఠశాలలో జూనియర్ మరియు యూత్ రెడ్ క్రాస్ యూనిట్లను ఏర్పాటు చేసి, విపత్కర పరిస్థితుల్లో సహాయక సైన్యంగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. పట్టణంలోని వైద్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులతో సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు క ృషి చేస్తామని దస్తగిరి పర్ల తెలిపారు. రెడ్ క్రాస్ కార్యకలాపాలకు సహకరించిన జిల్లా కలెక్టర్ కి, జిల్లా అధికారులకు, రాష్ట్ర రెడ్ క్రాస్ ప్రతినిధులకు, జిల్లా రెడ్ క్రాస్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.




# ఎటువంటి షరతులు లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకోవాలి




**ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 08** పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో ఎటువంటి షరతులు లేకుండా ఇంటర్మీడియట్ పరీక్ష ఫీజు కట్టించుకోవాలని డీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాలలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ బాలు మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి విద్యార్థులకు కళాశాల ఫీజు తో సంబంధం లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకోవాలని డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు వలసలకు వెళ్లి బతుకుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది. తమ పిల్లలను ఇక్కడ చదివిస్తున్నారు కావున విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ఫీజు కట్టించుకోవాలని అన్నారు. స్థానికంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గారు విద్యార్థులు ఎటువంటి షరతులు లేకుండా పరీక్ష ఫీజు కట్టించుకోవాలి అని అడగగా స్థానికంగా ఉన్నటువంటి ప్రిన్సిపల్ పాడైపోండి అనే విధంగా విద్యార్థులను మాట్లాడడం చాలా దుర్మార్గమైన పరిస్థితి అని తక్షణమే ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ ను తొలగించాలని ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ద ృష్టికి తీసుకు వెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు చిన్న రమేష్ సురేష్ అరుణ్ సుకుమార్ రాజు కిరణ్ రాజ్ కుమార్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరునికి బంగారు గొలుసు విరాళం



**పాణ్యం, అక్టోబర్ 8, పల్లె వెలుగు:** మండల పరిధిలోని ఎస్, కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి బుధవారం 42 గ్రాముల బంగారు తాళిబొట్టు గొలుసు విరాళంగా అందజేసినట్లు ఆలయ ఈవో రామక ృష? తెలిపారు. తిరుపతి పట్టణానికి చెందిన కర్నాటి ప్రశాంత్ వారి ధర్మపత్ని కర్నాటి స్వాతి కుటుంబ సభ్యులకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 42 గ్రాముల 200 మిల్లీ గ్రాములు బంగారు తాళిబొట్టు గొలుసును ఆలయ అధికార సిబ్బందికి అందజేశారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు పూలమాలలో, శాలువలతో సత్కరించి తీర్థ ప్రసాదములు, స్వామివారి చిత్రపటాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యాధులపై ఆరోగ్య శాఖ సమావేశం




**నంద్యాల బ్యూరో పల్లె వెలుగు అక్టోబర్ 8:** నంద్యాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాంధీనగర్ మీటింగ్ హాలు నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం కీటక జనిత వ్యాధులను నియంత్రణ కార్యక్రమం పై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ చికెన్ గునియా మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు దోమ కాటు వల్ల వస్తుందని గ్రామ పట్టణ ప్రాంతాల్లో దోమ కాటుకు ప్రజలు గొరిగాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జ్వరాలపై అవగాహన కల్పిస్తూ వ్యాధి లక్షణాలపై వారికి తెలియజేయాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో దోమల పై అవగాహన కల్పించాలని దోమ ఘాటు వల్ల జరిగే ప్రాణహాని గురించి ప్రజలకు అవగాహన మరియు ప్రతి శుక్రవారం ప్రజలు ఫ్రైడే ఫ్రైడే పై అవగాహన కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో నంద్యాల మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నిరంజన్ తో పాటు మలేరియా అధికారి సి చంద్రశేఖర్, సహాయ జిల్లా అధికారి కే సత్యనారాయణ, మలేరియా సిబ్బంది సభ్యులు సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ పై శిక్షణ




**పాణ్యం, అక్టోబర్ 8, పల్లె వెలుగు:** మండల పరిధిలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం విద్యార్థుల కోసం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డునో కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్ ఉపయోగించి ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్ అనే అంశంపై రెండు రోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ ను కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించనున్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు అక్టోబర్ 08వ తేదీ మరియు 09వ తేదీ, 2025 వరకు వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు ప్రస్తుత పరిశ్రమలలో అత్యాధునిక సాంకేతికతగా ఉన్న ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ కు వెన్నెముకగా ఉండే ఆర్డునో వంటి హార్డ్‌వేర్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు, వివిధ కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్ పై సంపూర? జ్ఞానాన్ని పాంటెక్ ఇ-లెర్నింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ధినేష్ కుమార్ విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణను అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులకు ఈ వర్క్ షాప్ అనేది ఏ విధంగా ఉపయోగించుకోవాలో అనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ శిక్షణ ద్వారా ఈసీఈ విద్యార్థులు టెక్నికల్ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని ఈసీఈ విభాగాధిపతి డా. మల్లికార్జున రావు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అలేఖ్య, హిమబిందు, వినోద్ కుమార్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు పర్యవేక్షణలో జరుగుతుంది అని తెలిపారు.



## మండలి సభ్యుల నియామకం పై నోటిఫికేషన్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 :** బండి ఆత్మకూరు మండలంలో వివిధ దేవాలయాలకు సంబంధించి ధర్మకర్తల మండలి సభ్యుల నియామకంపై దేవాదాయ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని మండల కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ బుధవారం తెలిపారు. నారాయణపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి కడమలకాలువ గ్రామంలోని శివ నందీశ్వర దేవాలయానికి బి కోడూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయానికి ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 9 మంది సభ్యులకు మించకుండా పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 27వ తేదీలోగా దేవాలయ శాఖ రైతు నగరం నంద్యాల వారికి సమర్పించుకోవాలని కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ తెలిపారు.

## చైనా ఆయుధాల్లో డొల్లతనం... నమ్మదగినవి కావా?

చైనా తయారుచేస్తున్న సైనిక ఆయుధాల నాణ్యతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అత్యాధునిక డిజైన్లతో ఆకట్టుకుంటున్నప్పటికీ, వాటిలో నాసిరకం పరికరాలు వాడుతుండటంతో క్షేత్రస్థాయిలో అవి విఫలమవుతున్నాయని, చివరికి ప్రాణాలు తీస్తున్నాయని ఓ నివేదిక వెల్లడించింది. దీనికి ఉదాహరణగా ఈ ఏడాది జూలైలో బంగ్లాదేశ్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదాన్ని పేర్కొంది.

# వరద బాధితులకు అండగా వెల్లాల లలితమ్మ

**వరద బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ.**
**ఆవుదూడ వంకకు ఇరువైపుల సైడ్ గోడ ఏర్పాటు చేయండి.**
**అమరావతి నగర్ లో రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి.**
**మున్సిపల్ కమిషనర్ కృష్ణకు కౌన్సిలర్ లలితమ్మ వినతి.**



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 8** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ 35వ వార్డు పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంజరాపోల్ కాలనీ ఇళ్ళలోకి నీరు ప్రవేశించి తిండిగింజలు, బట్టలు ఇంట్లోని సామానులన్ని తడిసిపోయి నష్టపోయిన పేద కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఆదేశాల మేరకు దాదాపు వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యావసర సరుకులను కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సొంత ఖర్చులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు మా వార్డు లోని పంజరాపోల్ కాలనీ ఆనుకుని ఉన్న ఆవుదూడ వంక విపరీతమైన ప్రవాహం వస్తుందని అటువంటి సమయంలో ఇళ్ళలోకి నీరు ప్రవహించడమే కాకుండా రోడ్లుపైన రెండు మీటర్ల నీరు ప్రవహించి ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి ఉండదని దయచేసి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి ఆవు దూడ వంకకు సైడ్ గోడ మరియు అమరావతి నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పరుశురాం, జమ్మన్న, తిక్కన్న, నాగేష్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# ఛి.. ఛి.. ఛీ.. వై.. ఛీ.. పి..!

## చీప్ లిక్కర్ పేరుతో వైసీపీ చీఫ్ పాలిటిక్స్
## గంప కింద ఇంటి దొంగలను దాచారు
## తెదేపా నాయకులపై బురద జల్లుతున్నారు
## వైసీపీ నాయకులపై రాష్ట్ర మాజీ కల్లుగీత డైరెక్టర్ ఫైర్



**ఒంటిమిట్ట పల్లెవెలుగు ప్రతినిధి:** చీప్ లిక్కర్ పేరుతో వైసీపీ నాయకులు చీఫ్ పాలిటిక్స్ చేస్తున్నారని, గంప కింద ఇంటి దొంగలను దాచిపెట్టి తెలుగుదేశం పార్టీ నాయకులపై బురద చల్లడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఎద్దేవా చేశారు. ఒంటిమిట్టలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఛి.. ఛీ.. ఇది ఒక పార్టీయేనా పార్టీలోని నాయకులు సిగ్గు ఎగ్గు లేకుండా వీధినపడి బరితెగించి అసత్య ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. వైసీపీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు లోపల ఎందుకు పడ్డారని ఆయన ప్రశ్నించారు. మొలకలచెరువు లిక్కర్ స్కామ్ కేసులో రాష్ట్రస్థాయి ఎమ్మెల్యే స్థాయి ఇన్చార్జిల స్థాయి టీడీపీ నాయకుల ప్రమేయం ఉందంటూ సిగ్గు ఎగ్గులేని వైసీపీ నాయకులు వీదినపడి గగ్గోలు పెడుతున్నారని ఆయన విమర్శించారు. 3500 కోట్ల రూపాయల లిక్కర్ స్కాములో అడ్డంగా బుక్కై ఊచలు లెక్కపెడుతున్న ఎంపీ, మాజీ ఎమ్మెల్యేలు, అధికారులను సముదాయించేందుకు, ప్రజలను మభ్యపరిచేందుకు మొలకలచెరువు చీప్ లిక్కర్ సంఘటనను భూతద్దంలో చూపించి జగన్ రెడ్డి ప్రభుత్వములో జరిగిన లిక్కర్స్ స్కామును చిన్నదిగా చూపించే ప్రయత్నం వైయస్సార్ పార్టీ చేస్తోందని విమర్శించారు. ఆ పార్టీ నాయకులు రోజుకో విధంగా మాట్లాడుతూ కూటమి పార్టీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు ఇవ్వడం వారి ఉనికితే వారి ఉనికికి మంచిది కాదన్నారు. చీప్ లిక్కర్ తయారీలో తంబళ్లపల్లె ఇన్చార్జికి మరో వ్యక్తికి సంబంధం ఉన్నదంటూ వార్తలు రావడంతో టిడిపి అధిష్టానం ఇప్పటికే వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. అయినా కూడా సంబంధం లేని వ్యక్తులకు నాయకులకు మరకలు అంటించే ప్రయత్నంలో భాగంగా ఉమ్మడి కడప జిల్లాలో వైయస్సార్ పార్టీ నాయకులు సిగ్గు ఎగ్గు లేకుండా ప్రకటనలు చేస్తూ నీతి భాహ్యమైన ఆరో పణలతో తెగబడ్డారన్నారు. లిక్కర్ స్కాము నిధులు అంతిమ లబ్ధిదారుకు అందాయనే ఆధారాలు సీట్ కు లభ్యమవ్వడంతో, గతంలో తమకు తొత్తులుగా, ఉన్న కొందరు నాయకుల సహకారంతో మొలకలచెరువు చీఫ్ లిక్కర్ సమస్యను వైయస్సార్ పార్టీ నాయకులే వెలుగులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సమస్యలో పలువురు వైయస్సార్ పార్టీ నాయకుల ప్రమేయం ఉందని వార్తలు వస్తున్నా వారి గురించి మాట్లాడకుండా టిడిపి నాయకుల గురించి మాట్లాడం విడ్డూరంగా వుందన్నారు. నీతివంతమైన రాజకీయాలు వైయస్సార్ పార్టీ కనుక చేస్తూ ఉంటే, వెంటనే మిథున్ రెడ్డి, చెవిరెడ్డి, ఐఏఎస్ అధికారులు, ఎందుకు 3,500 కోట్ల లిక్కర్ స్కాములో కూరుకుపోయారు అనే విషయాన్ని ఆ పార్టీ బహిరంగంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పామూరు సుబ్రహ్మణ్యం, ప్రముఖ న్యాయవాది భవనాసి రామదాసు, యువ నాయకులు దున్నుతల రఘురాం రెడ్డి, చాంద్ బాషా తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం కేసు నమోదు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి చెందిన నీలి వినోదిని (21) అనే మహిళ అదృశ్యమైనట్లుగా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ జగన్మోహన్ బుధవారం తెలిపారు. నీలి వినోదిని మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయిందని ఎక్కడికి వెళ్లిందో తెలియదని ఆచూకీ కొరకు ఫిర్యాదు చుట్టుపక్కల మరియు బంధువుల వద్ద వెతికిన కూడా ఆచూకీ లభించినందున ఈ దినము బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో వినోదిని తండ్రి నీలి మోహన్ ఫిర్యాదు చేసిన మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## డ్రైవర్ పై దాడి పట్ల ఆళ్లగడ్డ లో నిరసన
## డ్రైవర్లు విధులకు బహిష్కరణ

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8,** కడప జిల్లా దువ్వూరు వద్ద ఆర్టీసీ హైయర్ బస్సు డ్రైవర్ పై జరిగిన దాడికి నిరసనగా బుధవారం ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపోలో హైయర్ బస్సు డ్రైవర్లు విధులను బహిష్కరించి, సి ఐ టి యు కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డ్రైవర్లు పెద్ద ఎత్తున నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్ టి సి హైయర్ బస్సు డ్రైవర్ పై దాడి చేయడం దారుణం అన్నారు. డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులపై నాన్ బెయిలబుల్ కేసులను నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయితైక్వాండో క్రీడలకు దొర్నిపాడు విద్యార్థులు ఎంపిక



**దొర్నిపాడుఅక్టోబర్ 8 పల్లె వెలుగున్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి తైక్వాండో క్రీడా పోటీలకు అండర్ 14,17 విభాగాలకు చెందినశివ గౌతం ,హన్సిక ,శివాని, అదేవిధంగా అండర్ 17 విభాగానికి చెందిన అఖిల్ ప్రకాష్ ,మహమ్మద్ అఫ్రీద్ వెంకట దివ్యలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెన్నకేశవరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన కర్నూలు జిల్లాలోని డి,ఎస్,ఏ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎస్ ,జి ,ఎఫ్ క్రీడా పోటీలలో 14, 17 విభాగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు, బాపట్ల జిల్లా రేపల్లెలో ఈ నెల 10 నుండి 12 వరకు జరిగే పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

## చట్టాలపై అవగాహన ఉండాలి.

### హెడ్ కానిస్టేబుల్ డీఎన్ ప్రసాద్..



**మహానంది, పల్లె వెలుగు** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ డీఎన్. ప్రసాద్ తెలిపారు. బుధవారం నంద్యాల ఏఎస్పీ జావలి ఆదేశాల మేరకు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాల విద్యార్థినులకు శక్తి యాప్, 100,112,1930, వన్ స్టాప్ సెంటర్, సైబర్ నేరాలు గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రత్యేకంగా శక్తి యాప్ ను రూపొందించిన దీని ద్వారా ఆపద సమయాల్లో ఉన్న వారి లైవ్ లొకేషన్ వీడియో సైతం పోలీసులకు చేరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రతి తమ ఫోన్లో ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్నేహలత, పాఠశాల కరస్పాండెంట్ సిధిన్ సామెయెల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఫయాజ్ అహ్మద్



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 8** వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఫయాజ్ అహ్మద్ నిమతలయ్యారు ఆయన మాట్లాడుతూ నామీద నమ్మకం నుంచి నాకు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నియమించినందుకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే నాకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం, మార్గదర్శనం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి గారికి, యువ నాయకుడు జయ మనోజ్ రెడ్డి గారికి నా హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. పార్టీ ఆదేశాల మేరకు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి క ృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.

## ఎన్ఆర్ఈజీఎస్ వాలంటీర్స్ కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

**పాణ్యం, అక్టోబర్ 8, పల్లె వెలుగు:** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం నందు ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం లో ఎన్ఆర్ఈజీఎస్ వాలంటీర్లకు బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏపీవో శేషన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉప సంచాలకులు చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్స్ అందరూ మీకు కేటాయించిన 10 మంది నిరక్షరాస్యులను సెంటరు కు రప్పించారంటే మీరు 70% విజయం సాధించినట్లే అని వాలంటీర్స్ తో అన్నారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన శ్రామికులు అక్షరాస్యులుగా మారి సంతకాలు చేసే బాధ్యత వాలంటీర్స్ పై ఉంది దానికి తగిన సామాగ్రి కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని అని అన్నారు. మండల ఇంచార్జి పర్యవేక్షకులు ఆది నరసింహ మాట్లాడుతూ వాలంటీర్స్ అందరూ ప్రతి రోజు సెంటరు నడిపేటప్పుడు హాజరు వేసి, ఫోటోలు తీసి పంపాలని వారికి తెలియజేశారు. ఏపీఓ శేషన్న మాట్లాడుతూ వాలంటరీస్ సెంటర్స్ ను విజయవంతంగా నడిపి శ్రామికులకు విద్య నేర్పి విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని అన్నారు ఈ శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన టి ఎల్ ఏం బుక్స్ ను వాలంటీర్స్ కు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాము పొడ సుడితెగుళ్లను నివారించండి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 :** మన్యాకుమూరు మండలంలో వాతావరణ మార్పుల కారణంగా వరి పంటలో పాము కూడా అగ్గి తెగుళ్లు సుడిదోమ మరియు ఉల్లికోడు ఎక్కువగా ఆశించిందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాలువ వేంగలేటిపేట గ్రామాలలో వరి పొలాలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. తెగుళ్ల కారణంగా పంట నాణ్యత మరియు దిగుబడిని తగ్గిస్తాయి కాబట్టి రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో సూచించారు. పాము కూడా తెగుళ్లు ఆకులు, కాండంపై ఆకుపచ్చ బూడిద రంగుతో ఒకటి మూడు సెంటీమీటర్ల పొడవు మచ్చలు సక్రమంగా పెరుగుతూ బూడిద నుండి తెలుపు రంగులోకి మారతాయని అన్నారు. వీటికి గోధుమ రంగులు కూడా పంటలు ఎర్రగా మారుస్తాయని అన్నారు. నివారించడానికి హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లేదా వాలిడా మెషిన్ రెండు మిల్లీలీటర్లు లేదా ప్రొఫీకోనజోల్ ఒక మిల్లీమీటర్ లేదా ట్రిప్ లో ఛి స్ట్రోబిన్ ం టేబు కొజ్జనోల్ నాలుగు గ్రాములను 15 రోజులకు ఒకసారి మార్చి 2 గఫాలుగా పిచికారి చేయాలి. సుడిదోమా గోధుమ వర?పు తెల్ల మచ్చ దోమలు గుంపులు గుంపులుగా దుబ్బుల మొదలకు అడుగున నీటిమట్టంపై ఉండి దుబ్బుల నుండి రసాన్ని పీలుస్తాయని పైరు ప్రమేనా సుడులు సుడులుగా ఎండిపోతుందని అన్నారు. ఇవి ఒక్కోసారి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తాయని వీటి నివారణకు దోమలు తట్టుకునే రకాలను సాగు చేయాలని అన్నారు. నత్రజని ఎరువును సూచించిన మోతాదులోనే దఫాలుగా వేయాలని నాటిన పొలంలో రెండు మీటర్లు ఎడంలో ఉత్తర దక్షిణ దిక్కులో కాలిబాటలు తీయాలని అన్నారు. ప్రస్తుతం పంట ఈయన దశలో ఉన్నందున ఇదోఫెన్ ఫ్రాక్స్ 10% 300 మిల్లీలీటర్లు గాని భూ ప్రో ఫెజిన్ 25 శాతం 300 మిల్లీమీటర్లు గానీ పెన్ ఫ్యూ కార్బో 400 మిల్లీమీటర్లు గానీ లేదా ఈమిడా క్లోఫ్రీడ్ 60 మిల్లీలీటర్లు గాని 2500 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. మందు ద్రావణం మొక్కల మొదల్ల దగ్గర పడునట్లు పిచికారి చేయాలని ఏవో తెలిపారు. ఆకుల కొనల దగ్గర మొవ్వు పై ఒక్కొక్కటిగా గుడ్లను పెట్టి గుడ్డు నుండి వచ్చిన వెంటనే పిల్ల పురుగులు కాండంలోనికి తోలుచుకొని పోయి అంకురం వద్ద వ ృద్ధి చెందుతాయని తదుపరి అంకురము ఉల్లికాడ లాగా లేదా ఆకుపచ్చటి పొడుగాటి గొట్టంగా మార్పు బయటకు వస్తుందని పురుగు ఆశించిన పిలకలు ఎండిపోతాయని ఆలస్యంగా నాటిన పొలంలో వీటి తీవ్రత అధికంగా ఉంటుందని అన్నారు. వీటి నివారణ కొరకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు గాని లేదా ఫోరేట్ 10 జి గుళికలు 5 కిలోలు గాని ఎకరం పొలంలో వెదజల్లాలని ఏవో కోరారు. ఖరీఫ్ 2025 పంట నమోదు పూర్తయిన రికార్డులు సూపర్ చెక్ నిర్వహించినట్లు ఏవో పవన్ కుమార్ తెలిపారు ఇప్పటికే నమోదు చేసుకొని రైతులు వెంటనే సంబంధించిన రైతు సేవా కేంద్రాల ద్వారా పంట నమోదు చేసుకోవాలని ఏవో కోరారు ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయం విస్తరణ సిబ్బంది నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమితులైన మేడా మురళీధర్ కు నంద్యాల నాయి బ్రాహ్మణులచే ఘన సన్మానం.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** బీజేపీ నేత మేడా మురళీధర్ శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నియమితులైన సందరాన్నీ పురస్కరించుకుని నంద్యాల నాయి బ్రాహ్మణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, త్యాగరాజు స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ మేడా మురళీధర్ శ్రీశైలం దేవస్థానం ఆలయ అభివ ృద్ధికి తోడ్పడాలని, మంచి పేరు ప్రఖ్యాతలు గడించి మన నంద్యాలకు వన్నె తేవాలని ఆకాంక్షించారు. గతంలో నా ధర్మపత్ని ఊడుమాల్పూరం విజయ లక్ష్మీ కూడా శ్రీశైలం దేవస్థానం పాలక మండలి సభ్యురాలుగా పనిచేశారని, ఈ సందరరేగా గుర్తు చేశారు. అనంతరం నాయి బ్రాహ్మణ మిత్రులు శీనయ్య ట్రెజరర్, వెంకట్ (బీజేపీ), జానకి రాముడు లు దుశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈనెల 18న శ్రీ ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరించుకొని నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే నాదస్వరం విద్వాంసులకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ధన్వంతరి వైద్యులకు, వచ్చిన అతిథులకు గౌరవ సన్మానం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు.

# సస్పెండ్ అయిన అధికారిపై ఎందుకు అంత ప్రేమ

**ప్రజల కష్టాలను పట్టించుకోని అధికారులను ఎమ్మెల్యే కాపాడడం సోచనియం.**

**ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్, ఎంహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.**



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 8** వరదల సమయంలో ఆదోని మండల ప్రజలు ఇళ్లలోకి నీళ్లు చేరి, పొలాలు మునిగిపోయి నానా ఇబ్బందులు పడుతుంటే ఆదోని తహసిల్దార్ సెలవు పెట్టి పోవడం చాలా దురద ృష్టకరము. దీనివల్ల ఆదోని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ఇది గ్రహించిన ఆదోని సబ్ కలెక్టర్ ఆదోని తహసిల్దార్ పై వేటు వేయడంతో ఆయనను కాపాడడానికి ఏకంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రంగంలోకి దిగారనే వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమైతే ఇది చాలా సిగ్గుచేటు. ఎందుకంటే ఆదోని ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఆదోని ప్రజలను వరదల్లో గాలికి వదిలేసి వెళ్లిపోయిన తహసిల్దారును కాపాడడానికి ముందుకు రావడం అన్యాయము. దీనినిబట్టి ఎమ్మెల్యే పార్థ సారథి ఆదోని ప్రజల పై ప్రేమ ఉందా లేక బాధ్యత లేని అధికారులు అంటే ప్రేమ ఉందో స్పష్టమవుతుంది. కాబట్టి ఇలాంటి వింత పోకడలు పోవడం వల్ల ఆదోని ఎంఎల్ఏ పార్థ పట్ల ఆదోని ప్రజలు తమ వైఖరి మార్చుకోవాల్సి వస్తుంది. కాబట్టి ఖచ్చితంగా ఆదోని తహసిల్దార్ పై చర్య తీసుకోవాల్సిందేనని ఎంహెచ్పీఎస్ తరఫున ఆదోని ప్రజల తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.లేని ఎడల ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లి తహసిల్దార్ నిర్లక్ష్య వైఖరిపై పోరాడుతామని హెచ్చరిస్తున్నాము. మరోపక్క ఆదోని అభివ ృద్ధి తనవల్ల కాదనుకున్నాడో ఏమో గాని ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి ఆదోని బాగుపడుతుందా లేదా అని చిలక జోస్యం చెప్పించుకోవడము హాస్యాస్పదము.చివరికి ఆదోని ప్రజల బతుకులు పంజరంలో చిలుక జోస్యం పై ఆధారపడుతున్నాయా అని ఎమ్మెల్యేను సూటిగా ప్రశ్నిస్తున్నాము. ఎమ్మెల్యే అనే వ్యక్తి తన నియోజకవర్గ ప్రజల అభివ ృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా ప్రయత్నం చేయాలి తప్ప ఇలా చిలక జోస్యాలు చెప్పించుకుంటూ కాలం వెళ్ళదీయడం ఆదోని ప్రాంత ప్రజలను అవమానించటమే. ఆదోని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎమ్మెల్యేగా ఆదోని అభివ ృద్ధి కోసం పాటుపడాలని హితవు పలుకుతున్నాము.

## ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.



**పల్లె వెలుగు ఆత్మకూర్.** రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని స్కూల్లు మరియు కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ ఆదేశాలమేరకు నేడు ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ ఆధ్వర్యంలో ఆత్మకూరు టౌన్ లోని తెరిసా జూనియర్ కళాశాల నందు "రోడ్డు భద్రత పై అవగాహన" కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందరరేగా డిఎస్పి రామంజి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు మరియు సురక్షిత రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని ముఖ్యంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ల ప్రాధాన్యతపై సులువుగా అర్థం చేసుకునేందుకు ఉదాహరణలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మరియు పాదాచారుల భద్రత మరియు వారు సురక్షిత%శీ%గా రోడ్డు దాటడం గురించిన వివరాలపై అవగాహన కల్పిస్తూ, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే జరిగే ప్రమాదాల గురించి , మైనర్ డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ చేయరాదని విద్యార్థులకు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్లు రాము , సురేష్ కుమార్ రెడ్డి మరియు తెరిసా కళాశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి.



**రుద్రవరం. పల్లె వెలుగు :** కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివ ృద్ధి జరుగుతుందని రుద్రవరం మండల పరిధిలోని భూమా నాగిరెడ్డి పల్లె టిడిపి యువ నాయకులు భూమా విజయ బాస్కర్ రెడ్డి, లింగాపురం ప్రసాద్ అన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వము మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసినది అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని అభివ ృద్ధి పథకాలను ప్రభుత్వము అమలు చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ నీలకంతేశ్వర్ , మహిళా పోలీసు నసిమోన్ టిడిపి నాయకులు చిన్న నరసింహుడు (నీటిసంగం చైర్మన్), చంద్ర కార్యకర్తలు నరసింహ ,గురప్ప తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై తుది సమీక్ష



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 16న కర్నూలు పర్యటనకు రావడంతో, భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదేశిస్తూ అడిషనల్ డీజీ మధుసూదన్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఓర్వకల్లు ఎయిర్పోర్టు వద్ద ఏరో వన్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశంలో రూట్ మ్యాప్, పార్కింగ్ ప్రదేశాలు, హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలం, వాహనాల డైవర్షన్లు తదితర అంశాలను జిల్లా %ఒ్రా% విక్రాంత్ పాటిల్ వివరించారు. పర్యటనలో భాగంగా ఓర్వకల్లు మండలం, నన్నూరు సమీపంలోని రాగమయూరి సభా స్థలాన్ని పరిశీలించారు. డ్రోన్ కెమేరాతో భద్రతా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కానిస్టేబుల్ స్థాయి నుంచి పైస్థాయి అధికారులను మాత్రమే పర్యటన బందోబస్తు విధుల్లో నియమించాలని, విధులు కేటాయించిన అధికారులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో శ్రీకాంత్, లు కోయ ప్రవీణ్, సెంథిల్కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, %ఒ్రా%లు విక్రాంత్ పాటిల్, షెల్కే నచికేత్ విశ్వనాథ్, క ృష?కాంత్, మణికంఠ చందవోలు, దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికా పాటిల్, ట్రైనీ క ృష?మోహన్, ఇంటెలిజెన్స్ అధికారులు, లు పాల్గొన్నారు.



## ప్రధాన మంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

**రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో ఈ నెల 16 వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్న సందరరేగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు జిల్లాలో పర్యటించనున్న సందరరేగా నన్నూరు టోల్ గేట్ దగ్గర ఉన్న రాగమయూరి వద్ద పార్కింగ్, హెలిప్యాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు టీజీ భరత్ పరిశీలించారు..ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ప్రధాన మంత్రి పర్యటనను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టి క ృషితో విజయవంతం చేయాలన్నారు... హెలిప్యాడ్ , సభా ప్రాంగణం, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి... తాసిల్దార్ ధోని ఆల్బైడ్.



**రుద్రవరం. పల్లె వెలుగు :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని తహసిల్దార్ ధోని ఆల్రైడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రం రుద్రవరం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా తహసిల్దార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి అన్నం, సాంబారు, ఉడికేసిన కోడిగుడ్లు, చిక్కీలు రుచి చూసి, విద్యార్థులు సుమారు 320 మంది భోజనం చేస్తుండగా సంతోషం వ్యక్తం చేశారు. వంటలు శుభ్రంగా, శుచిగా ఉన్నాయని తహసిల్దార్ సంత ృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట వీఆర్వో సంజీవరెడ్డి, హెడ్మాస్టర్ వెంకటరమణ సిబ్బంది ఉన్నారు.

## ఏపీలో ఐదు విశ్వవిద్యాలయాలకు వీసీల నియామకం

రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్లోని ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలకు కొత్త ఉపకులపతులను (వైస్ ఛాన్సలర్లను) నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని కీలక యూనివర్సిటీలకు పూర్తిస్థాయి వీసీలను నియమించడంతో పాలన, విద్యా కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి.

## విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా రామ్మోహన్ బాధ్యతలు



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 8** ఆదోని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా చెన్నూరు రామ్మోహన్ బుధవారం స్థానిక కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనిచేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. డివిజన్ పరిధిలోని డి ఈ లు, ఏఈలు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడి పురుషోత్తం, సంతోష్ ఉన్నారు.

## చిట్టిబొట్ల భరద్వాజ శర్మకు సన్మానం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 :** శ్రీశైలం దేవస్థానానికి సంబంధించి ధర్మకర్తల మండలి సభ్యులుగా ఎంపికైన బి కోడూరు గ్రామానికి చెందిన డాక్టర్ చిట్టిపొట్ల భరద్వాజ శర్మను బుధవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు సన్మానించారు. కొద్దిరోజుల క్రితమే భరద్వాజ శర్మ సతీ వీడియో గానికి గురయ్యారు. ఇలాంటి సందరరేలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భరద్వాజ శర్మను శ్రీశైలం ట్రస్ట్ బోర్డు కు సభ్యులుగా నియమించారు. ఈ సందరరేగా బి కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలకు చెందిన వివిధ నాయకులు భరద్వాజ శర్మను పూలమాలలతో శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమం సమాఖ్య కార్యదర్శి నగర డోన సుధీర్ తో పాటు ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి ప్రభాకర్ శర్మ తదితరులు కూడా శర్మను సన్మానించి అభినందించారు తననుట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఎంపిక చేసిన శ్రీశైల ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి భరద్వాజ శర్మ క ృతజ్ఞతలు తెలియజేశారు.

# “ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచేందుకే డిజిటల్ బుక్



బద్వేల్ అక్టోబర్ 8( పల్లె వెలుగు) కూటమి ప్రభుత్వ పాలనలో అన్యాయానికి గురైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు, సామాన్య ప్రజల కోసం వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు డిజిటల్ బుక్ లాంచ్ చేశారని ఈ సందరరేగాగోపవరంమండలం పి .పి. కుంట గ్రామంలో పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ గార్లు” వైయస్సార్సీపీ డిజిటల్ బుక్ “ క్యూఆర్ కోడ్ పోస్టర్ ను ఆవిష్కరించారు

**ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 15 నెలలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు... వైయస్సార్సీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారని... సోషల్ మీడియా వారిని సైతం వదిలిపెట్టడం లేదని వారిపై కూడా అక్రమంగా కేసులు పెడుతూ ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా ఈ కూటమి ప్రభుత్వానికి బుద్ధిరావడం లేదన్నారు .అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్తులో చర్యలు ఖాయమని... ఎక్కడున్నా వారిని చట్టం ముందు నిలబెడతామని ఎవరికైనా అన్యాయం జరిగిన డిజిటల్ బుక్ లో నమోదు చేయవచ్చునని అన్నారు. డీబీ.డబ్ల్యూఈవైయస్ఆర్సీపీ. కామ్” అనే వెబ్ సైట్ లో లాగిన్ అయ్యి.... 040-49171718 అనే నెంబర్ కు గాని కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. వైయస్సార్సీపీ అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని... ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రవి చంద్రారెడ్డి, రాష్ట్ర మరియు జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధం విభాగాల నాయకులు వేణుగోపాల్ రెడ్డి, హరిక ృష? రెడ్డి, పుల్లయ్య, వెంకట సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, సుబ్బు తిరుపాల్ రెడ్డి, సర్పంచులు నాగేంద్ర, వెంకటేష్, మురళి, శివారెడ్డి, శివ, నాగరాజు, కేశవ పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు

## అరటి సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన.



రుద్రవరం.పల్లె వెలుగు : అరటి సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఆలమూరు రైతు సేవ కేంద్రంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ దీప్తి అరటి సీకటోక మచ్చతెగులు మరియు అరటిలో ఆయా యాజమాన్య పద్ధతులు అరటిలో బంచ్ కవర్స్, ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం పద్ధతులపై వివరించారు. ఆయిల్ ఫామ్ మేనేజ్మెంట్ మోహన్ రెడ్డి వాటి మార్కెటింగ్ గురించి రైతులందరికీ తెలియజేయడం జరిగింది.ఆళ్లగడ్డ డివిజన్ ఉద్యాన అధికారి దస్తగిరి ఉద్యాన శాఖ యొక్క స్కీమ్స్ వాటి ఉపయోగాలు మొక్కల సబ్సిడీలు, ఆర్కెవివై, తేనెటీగల పెంపకం, మష్రూమ్ కల్టివేషన్, గురించి చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో మహానంది సైంటిస్ట్ డాక్టర్ దీప్తి ఆయిల్ ఫామ్ కి సంబంధించిన మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ ఉద్యాన అధికారి దస్తగిరి , రుద్రవరం వ్యవసాయ అధికారి సుమతి ,ఏఈఓ రాజు, ఆలమూరు రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రావణి, ఫణిరాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి...

## బాచేపల్లి గ్రామంలో రైతు సదస్సు..



ఆళ్లగడ్డ అక్టోబర్ 8 పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలం లోని బాచేపల్లి గ్రామంలో మంగళవారం భూసార పరిరక్షణపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ డీజీఎం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు భూసార పరిరక్షణ కోసం పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని సూచించారు. ఒకే పంట కాకుండా మార్చి, మార్చి పంటలు వేయడం ద్వారా భూసార సంరక్షణ, అధిక దిగుబడులు పొందవచ్చని సూచించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, సీనియర్ ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, సేల్స్ ఆఫీసర్ రాజేష్, అభివ ృద్ధి అధికారి చిన్న ఓబయ్య, ఎండి ఈ ఓబయ్య, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్ , వెంగన్న గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## కర్నూలులో ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన ...

# అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి ఐపియస్





### ఏర్పాట్లను డ్రోన్ కెమెరా , రూట్ మ్యాప్ తో పరిశీలన చేసిన ...

### అడిషనల్ డిజి , ఐజి, డిఐజిలు, ఎస్పీలు .

పల్లె వెలుగు కర్నూలు క్రైమ్ అక్టోబర్ 8ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల పై అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి గారు ఐపియస్ గారు పకడ్బందీ భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయా పోలీసు అధికారులకు సూచించారు. ఈ సంధర్బంగా బుధవారం మోదీ పర్యటన ఏర్పాట్ల పై కర్నూలు , ఓర్వకల్లు ఎయిర్ పోర్టు దగ్గర ఉన్న ఏరో వన్ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిజి మధుసుధన్ రెడ్డి గారు మొదటగా గూగుల్ రూట్ మ్యాప్ ను పరిశీలించారు. రూట్ మ్యాప్ ను పరిశీలిస్తూ ఓర్వకల్లు మండలం, నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ , తదితర ప్రదేశాల గురించి పర్యటన వివరాలను కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ లను అడిగి తెలుసుకున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు , హెలిప్యాడ్, బహిరంగ సభ, వాహనాల డైవర్సన్స్ ల తదితర విషయాల గురించి అడిషనల్ డిజి, ఐజి, డిఐజిలకు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ గారు వివరించారు.ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను అడిషనల్ డిజి గారు ఆదేశించారు.అడిషనల్ డిజి మధుసూధన్ రెడ్డి గారు మాట్లాడుతూ...కానిస్టేబుల్ స్థాయి నుండి ఆ పై స్థాయి అధికారులను మాత్రమే ప్రధాని పర్యటన బందోబస్తు విధులకు కేటాయించాలన్నారు. విధులు కేటాయించిన పోలీసు అధికారులు మానిటరింగ్ చేస్తూ ఉండాలన్నారు.పూర్తి భాద్యత వహించాలన్నారు. అనంతరం ఓర్వకల్లు నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో పర్యటించారు. భద్రత ఏర్పాట్ల ను డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలన చేశారు. ఈ సమావేశంలో ఐజి శ్రీకాంత్ , డిఐజిలు కోయ ప్రవీణ్, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి , ఎస్పీలు విక్రాంత్ పాటిల్ , షెల్కే నచికేత్ విశ్వనాథ్, క ృష? కాంత్ , మణికంఠ చందవోలు , దేవరాజ్, ధీరజ్ కునుబిల్లి, దీపికాపాటిల్, ట్రైనీ ఐపియస్ లు, అడిషనల్ ఎస్పీ క ృష? మోహన్, డిఎస్పీలు, ఇంటెలిజెన్స్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి.....

## సహకార సంఘం అధ్యక్షుడు ఎర్రం ప్రతాపరెడ్డి.



రుద్రవరం. పల్లె వెలుగు : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని చేసుకోవాలని టిడిపి నాయకులు పెద్దకంబలూరు సహకార సంఘం అధ్యక్షులు ఎర్రం ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చినహామీలను నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాసులు, వెంకట రామయ్య పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సభ విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పిలుపు

### దూపాడులో 'సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యేబీ కూటమి నేతలతో సమీక్ష



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలో ప్రధానమంత్రి శ నరేంద్ర మోదీ పర్యటించనున్న నేపథ్యంలో, పాణ్యం నియోజకవర్గంలోని నన్నూరు రాగమయూరి వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పాణ్యం శాసనసభ్యురాలు, అసెంబ్లీ కమిటీ చైర్పర్సన్ గౌరు చరిత రెడ్డి కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**జీఎస్టీ అవగాహన కార్యక్రమం** బుధవారం ఉదయం దూపాడు జాతీయ రహదారి నందు గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఫోర్స్ షోరూమ్లో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆమె జీఎస్టీ పన్నులపై వినియోగదారులకు అవగాహన కల్పించారు.

**వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సమీక్ష** అనంతరం, ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై చర్చించేందుకు వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా కల్లూరు, ఓర్వకల్లు మండలాలతో పాటు కల్లూరు అర్బన్ పరిధిలోని 16 వార్డుల ఇంచార్జిలు, ముఖ్య నాయకులతో ఆమె ప్రత్యేకంగా భేటీ అయ్యారు.మోదీ సభకు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ భారీ ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని గౌరు చరిత రెడ్డి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, కార్పొరేషన్ డైరెక్టర్లు ఎస్కే శ్రీనివాస రావు, సుబ్బయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తడకనపల్లి సర్పంచ్ సహారాబి, సింగిల్ విండో చైర్మన్ లు పర్ల శేఖర్, ఉలిందకొండ ఈవీ రమణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపోగు వెంకట స్వామి, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎస్. ఫిరోజ్, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదేష్ ప్రభాకర్ యాదవ్, ఓర్వకల్లు మండలం టీడీపీ అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, బీజేపీ నాయకులు చెన్నయ్య, సోమ శేఖర్ రెడ్డి, మద్దిలేటి, జనసేన నాయకులు బజారన్న, ఓర్వకల్లు మండల టీడీపీ సీనియర్ నాయకులు విశ్వేశ్వర రెడ్డి, పియు మాదన్న, కాసాని మహేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి సహా కల్లూరు, ఓర్వకల్లు ప్రాంతాల కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బుర్రారెడ్డి పల్లె టిడిపి నాయకుడు

## న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి



దొర్నిపాడు అక్టోబర్ 8 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు న్యాయవాది అయిన కాకర్ల రమేష్ చౌదరి బుధవారంరాష్ట్ర మంత్రి కర్నూలు జిల్లా ఇన్చార్జి అయిన పయ్యావుల కేశవ్ లను అనంతపురంలోనిమంత్రి నివాసంలో కలిసినట్లు ఆయన తెలిపారు,ఈ సందరరేగా రమేష్ చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి క ృషి చేస్తామన్నారు, మంత్రితో తెలిపామన్నారు, అదేవిధంగాగ్రామాలలో నెలకొన్న అభివ ృద్ధి పనుల గురించి మంత్రిద ృష్టికి తెలిపినట్లు ఆయన తెలిపారు, ఆయన వెంట వెళ్లిన టిడిపి కార్యకర్తల తోమంత్రిని కలిసినట్టు తెలిపారు

## భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలు సమావేశం

### భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు కమ్మ తోట రామక ృష్ణ



ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 8 భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 16వ తేదీన కర్నూలు జిల్లా పర్యటన వస్తున్న సందరరేగా జనసమీకరణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈరోజు మంత్రాలయం అసెంబ్లీ లో జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామక ృష? అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రాలయం అసెంబ్లీ మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి.....రామనాథ్ రెడ్డి.



రుద్రవరం. పల్లె వెలుగు : ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేరూరు టిడిపి నాయకుడు రామనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చినహామీలను నెరవేరుస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నీలకంఠేశ్వర్,వెలాూరే నాగార్జున రెడ్డి నాయకులు రమణారెడ్డి, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

### అమ్మ పేరుతో మొక్కను నాటిన సబ్ కలెక్టర్ మౌర్య బరోద్వాజ్.




ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 8 ఆదోని డివిజన్ ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపం నందు నగరవనంలో అటవీశాఖ వారి ఆధ్వర్యంలో స్వఛతే హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుతో మొక్కను నాటిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.ఈ కార్యక్రమంలో ఆదోని రెంజ్ ఆఫీసర్ తేజస్వి, తహశీల్దారు శేషపాణి,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, రామచంద్ర, బీటి ఆఫీసర్ అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ వచ్చేదే మన వైసీపీ ప్రభుత్వమే...

**వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన పెద్దకడుబూరు వైసీపీ మండల నేతలు...**

**- రాబోవు 2029 ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు...**

**- వైసీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి భరోసా...**

పెద్దకడుబూరు మండలం ( పల్లె వెలుగు న్యూస్ ) అక్టోబర్ 08 :- వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో పెద్దకడబూరు మండలం వైయస్సార్సీపి కీలక నేతలను ఆయన అభిమానులతో మమేకమయ్యారు. అందరినీ పేరుపేరునా పలకరించి వారి తెలుసుకున్నారు. కష్టసుఖాలను కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడొద్దని.. పార్టీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు. అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని వివరించారు. రానున్న కాలంలో ప్రతీ మండల నాయకులకు కార్యకర్తకు తనతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని వైఎస్ జగన్ అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలం నుంచి వైసీపీ కేంద్ర కార్యాలయంను బుధవారం పెద్దకడుబూరు మండలం వైసీపీ నేతలు జగన్మోహన్ రెడ్డి ని కలిశారు. సర్పంచ్ మాల రామాంజనేయులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న పంచాయతీ నిధులు అరకొరగా వదిలి వాటితోనే మరెన్నో పనులు చేపిస్తున్నారని ఆయనకు తెలిపారు. అలాగే మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో టిడిపి నాయకులు అరాచకాలు చాలా పెరిగాయని ప్రభుత్వ అధికారులపై ఒత్తులు తెచ్చి వైసీపీ నాయకులకు ఎలాంటి పనులు చేయకుండా అడ్డుకుంటున్నారని జగన్మోహన్ రెడ్డి తో అన్నారు. వీరి మాటలకు స్పందించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ తొందర్లోనే ప్రతి ఒక్క కార్యకర్తకు మంచి రోజులు వస్తాయని మీరు ఎలాంటి అధైర్య పడవద్దని కష్టపడిన ప్రతి



ఒక్క కార్యకర్తకు నాయకులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ మాల రామాంజనేయులు, మాజి ఎంపీపీ రఘురాం, చంద్రశేఖర్ ఆచారి, వెంకటేష్ రెడ్డి, హనుమపురం ఈరన్న, ఆర్లప్ప, ముకరన్న, బ్రహ్మయ్య మరియు తదితరులు జగన్మోహన్ రెడ్డి ని కలిశారు...

## ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి కృషితో మట్టి రోడ్లకు మోక్షం

**గుంతల రోడ్లకు మహర్దశ,,,,**

**ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామ వాసులు,, ,,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామీణ గుంతల మట్టి రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కొన్నింటికి నిధులు మంజూరైనా ప్రజాప్రతి నిధులు మట్టి రోడ్లు వేయలేకపోయారు. దీంతో ఆ గ్రామ ప్రజలు, అంగన్వాడీ స్కూల్ పిల్లలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కడివేళ్ల గ్రామ టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సార్ దృష్టి కి తీసుకెళ్లిన మూడు రోజులకే మట్టి రోడ్డు కు అనుమతి ఇవ్వడం జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మట్టి రోడ్ల నిర్మాణానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా " బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు కడివేళ్ల గ్రామ అధ్యక్షులు బోయ గుంట్టెప్ప భూమి పూజ చేసి, పనులు ప్రారంభించడంతో గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి కి కడివేళ్ల గ్రామస్థులు క ృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హిందూ సమాజంలో అంటరానితనాన్ని పోగొట్టాలి



మహానంది, పల్లె వెలుగు హిందూ సమాజంలో అంటరానితనాన్ని పోగొట్టాలని ఆర్ఎస్ఎస్ కోరుతుందని రాష్ట్ర కార్య కార్యకారిణి యుగంధర్ పేర్కొన్నారు. బుధవారం మహానంది పుణ్యక్షేత్రంలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గే వార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను 1925లో విజయదశమి పర్వదినాన స్థాపించారన్నారు.ప్రతి ఒక్కరూ కూడా స్వదేశీ భావాలు కలిగి ఉండాలంటే, స్వదేశీ వస్తువులనే ఎక్కువగా మన ఇంట్లో వాడాలని తెలిపారు.పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,నీటిని పొదుపుగా వాడడం, చెట్లను నాటడం వాటిని సంరక్షించడం ఇలాంటి పనులు ప్రతి ఒక్కరు చెయ్యాలని, అప్పుడే దేశం బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, ఖండ కార్యవాహ లక్కాకుల చిన్న కాశయ్య, పాల్గొన్నారు.



## బాబు ఘూరిటీ, మోసం గ్యారంటీ

**గ్రామ అనుబంధ కమిటీలు ఏర్పాటు**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో బాబు ఘూరిటీ, మోసం గ్యారంటీ కార్యక్రమం,మరియు గ్రామ అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అనుబంధ కమిటీలు చేసి ప్రతి కార్యకర్తను ఒక సైనికులుగా పని చేయాలని ఈ అనుబంధం కమిటీల ముఖ్య ఉద్దేశం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక "బాబు ఘూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు మండలం అధ్యక్షులు బిఆర్ బసిరెడ్డి , గ్రామ సర్పంచ్ బి.లక్ష్మి దేవి, నల్లారెడ్డి సారథిలో బనవాసి గ్రామం లో నిర్వహించబడింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఖజానా కాళీ అని చెప్పడం ఆయనకు అలవాటైందని 30 సంవత్సరాలు అనుభవమును చెప్పుకునే చంద్రబాబు అలా చెప్పడం సిగ్గుచేటు, చంద్రబాబు అప్పులు చేసిన కొత్తగా ముఖ్యమంత్రి అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని సంక్షేమ పథకాల అమలు చేశాడు దీన్ని భరించలేక చంద్రబాబు ఖజానా ఖాళీ అవుతుంది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలు చేయకుండా సంక్షేమ పథకాలు మహిళలకు నెలకు 1500 ఇవ్వాలిని,అడిగితే అక్రమంగా కేసులు పెడతారని అని అన్నారు. పార్టీ స్టేట్ పార్లమెంట్ సెక్రటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ,బి.ఆర్ బసిరెడ్డి , జెడ్పిటిసి బీమి రెడ్డి ,కేశన్న మాట్లాడుతూ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం సంక్షేమ పథకాలు మహిళలు గ్యాస్ సబ్సిడీ రాలేదని, తల్లికి వందనం అందలేదని,పింఛన్ల హామీలు చేయలేదని, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు ఇంటి గడప వద్దకు వచ్చేవి అని పేదలైతే నేను రైతులకు రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ, పంటలకు ఇన్సూరెన్స్,గిట్టుబాటు ధరల కోసం ప్రత్యేక నిధి ఏర్పాటుచేసి రైతులకు మంచి చేసిన ఘనత ఆయనదని, ప్రభుత్వంలో మీకు రావాల్సినవి ప్రభుత్వం ఇవ్వలేదంటే, ప్రతినిధులను నిలదీయండి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ పార్లమెంట్ సెక్రటరీ ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ,మురారి రెడ్డి ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బిఆర్ బసి రెడ్డి రెడ్డి , బనవాసి నాయకులు ఎమ్మిగనూరు మండలం యూత్ ప్రెసిడెంట్ బి.బసిరెడ్డి, సర్పంచ్ నల్లారెడ్డి వై సర్పంచ్ గొల్ల రంగన్న,గ్రామ అధ్యక్షుడు బి చంద్రశేఖర్ రెడ్డి, మాణిక్య రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి,హమాలీ యూనియన్ నాయకులు అంజప్ప, వికలాంగుల నాయకులు లక్ష్మీనారాయణ,రాముడు, బీ శ్రీనివాసులు, జిల్లా నాయకులు,మండల కమిటీ నాయకులు,జడ్పిటిసి,ఎంపీపీ,సర్పంచులు,ఎంపిటిసిలు, గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జీఎస్టీతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు.



మహానంది, పల్లె వెలుగు సూపర్ జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు ఆదాయం రెట్టింపు అవుతుందని కెసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్' కార్యక్రమం సర్పంచ్ షేక్ అస్లాం భాష ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం ర్యాలీ నిర్వహించి ఇంటింటికి కరపత్రాలను పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు.కూటమి ప్రభుత్వం చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా, వైద్య రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, టీడీపీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున, టిడిపి నాయకులు పాశం శ్రీనివాసులు, పాశం రమణ,ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లాలమ్మ, జనసేన నాయకులు బోనాసి ప్రసాద్, చిన్న కుళాయి, రాజశేఖర్ నాయక్, పొదుపు మహిళలు, ప్రజలుపాల్గొన్నారు.



## తిరుపతిలో ఎస్వీ యూనివర్సిటీ లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ లో,,,,,, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి,,,,,




ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 8 తిరుపతిలోని ఎస్వీ యూనివర్సిటీ సెనెట్ హాల్‌లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉన్నత విద్యపై సమీక్షా సమావేశానికి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఉన్నత విద్యకు సంబంధించి నిధుల కేటాయింపులు, వాటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధిక వోల్టేజ్ కరెంట్ బిల్లు చెల్లించడంలో ఆలస్యం చేయడం వల్ల రూ.14.33 కోట్లు కోల్పోవాల్సి వచ్చిందనే 2018లో వచ్చిన కాగ్ నివేదికపై కమిటీ చర్చించారు

## మూల పెద్దమ్మ హుండీ లెక్కింపు

పల్లె వెలుగు పత్రిక గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం %డ% గ్రామంలో వెలసియున్న శ్రీ మూల పెద్దమ్మ దేవస్థానం గతివేములలో వాంటే లెక్కింపు జరిగి నది. అమ్మవారి గరసేదిలో గల 2 శాశ్వత వ్రాంచీల ద్వారా లెక్కింపు జరిగినది. రెండు శాశ్వత వాంచీల ద్వారా రూ. 8,10,575-00 రూపాయలు దేవస్థానమునకు ఆదాయం రావతము జరిగినది. ఈ బాందేల ఆదాయం సుమారు 6 నెలల కాల వ్యవధి తరువాత రూ! 8,10575-00 వచ్చి నీది. ఈ వాండీ లెక్కింపు కార్య క్రమంలో పర్యవేక్షణ అధికారి నంద్యాల తనిఖీ అధికారి) పి.వారిచం(ద్రా రెడ్డీ గారు మరియు ఆలయ కార్య నిర్వాహణ అధికారి యస్.రామలింగా రెడ్డి మరియు గ్రామ పెద్దలు అయిన డి. నరేంద్రరెడ్డి డి.రమణారెడ్డి . మరియు అర్చకులు ఆలయ సిబ్బంది మరియు నంద్యాల సేవా సమితి వారు పాల్గొన్నారు.



## సూపర్ జి ఎస్ టి.. సూపర్ సేవింగ్స్

బనగానపల్లె అక్టోబర్ 8 కళాశాల విద్యా డైరక్టర్ ఆదేశాల మేరకు జీఎస్టి 2.0 సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ అనే అంశంపై కళాశాలలోని వాణిజ్య విభాగ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ లలిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టి 2.0 రూపంలో సరళతరం చేసిన పన్నుల విధానంతో పేద మధ్య తరగతి వర్గం వారికి అనేక లాభాలు ఉన్నాయంటూ ప్రస్తుత తగ్గిన పన్ను విధానం ద్వారా ప్రజలు తమ ఆదాయాన్ని పొదుపు చేసుకోవడమే కాకుండా ఆ పోదుపును ఇతర మార్గాల ద్వారా అభివ ృద్ధికై వినియో గించుకోవచ్చని తెలియజేశారు. కామర్స్ ఇన్చార్జి డా. కె. రామక్రిష? విద్యార్థులకు ఈ జీఎస్టి ని సులభతర పద్ధతి ద్వారా అవగాహనను కల్పించడం జరిగింది తదుపరి విద్యార్థులకు జీఎస్టీ, సేవింగ్స్‌పై ర్యాలీ నిర్వహించారుఈ సందరరేగా కామర్స్ విభాగాధిపతి డా. కె. రామక ృష?, అధ్యాపకులు డా. కె. నాగతిమ్మయ్య, శ్రీమతి సి. వరలక్ష్మి, శ్రీమతి సి. మాధవి విద్యార్థులకు జీఎస్టీ విధానం, పొదుపు ప్రాధాన్యం గురించి వివరించారు. విద్యార్థులు ర్యాలీలో జీఎస్టీపై నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు




## మానవత్వం చాటుకున్న ఎస్ఐ





మహానంది పల్లె వెలుగు రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి తన వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామ పరిధిలోని మలుపు వద్ద ఆటో- కారు ఢీకొన్నాయి. తిమ్మాపురం నుండి నంద్యాలకు ప్రయాణికులు, ఉపాధ్యాయులను ఎక్కించుకొని వెళు తున్న ఆటోను, వేగంగా వస్తున్న కారు మరొక కారుని ఓవర్టేక్ చేయబోయి అదుపుతప్పి ఆటోను వెనుక వైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తాపడడంతో ఉపాధ్యాయులు రాఘవేంద్రమ్మ, ఉమామహేశ్వరమ్మ, జయరాముడు, ఆటోడ్రైవర్ బాలస్వామిలకు గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న ఎస్సై, సిబ్బంది మురళి గాయలతో ఉన్న వారిని చూశారు. వెంటనే ఎస్సై, సిబ్బంది, ప్రజలు ఆటోను పైకి లేపారు. ఎస్సై తన వాహనంలో చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేపడుతున్నామని మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మానవత్వంతో స్పందించి దగ్గరుండి ఆసుపత్రికి తరలించిన ఎస్సై, పోలీస్ సిబ్బందిని ప్రజలు అభినందించారు.



# కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేయాలి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్





**రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రావాలి**

**పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి**

**పత్తి అమ్ముకొనుటకు రైతు స్లాట్ బుకింగ్ తప్పకుండా చేసుకోవాలి**

**పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష అదనపు కలెక్టర్**

**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** పత్తి పంటను కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా మార్కెటింగ్, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, రవాణా, తూనికలు కొలతలు అధికారులతో పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025%--%26లో జిల్లాలో 98,260 ఎకరాలలో పత్తి సాగు జరిగిందని, 11,79,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అక్టోబర్ మాసం తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధికంగా పంట రాక ఉంటుందని వివరించారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువగా మార్కెట్‌లో రేటు పలికితే వెంటనే సీసీఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు భూపాలపల్లి, కాటారం మరియు చిట్యాల మార్కెట్ పరిధిలో మొత్తం 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పత్తి తేమ శాతం 8% ఉన్నప్పుడు కనీస మద్దతు ధర రూ"8,110/గా ఉన్నదని చెప్పారు. రైతులు తమ పత్తిని మధ్యవర్తులు లేదా దళారులకు అమ్మకుండా, కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికినప్పుడు సీసీఐ కేంద్రాలలో అమ్మాలని సూచించారు.జిన్నింగ్ మిల్లుల్లో నీరు, విద్యుత్, టాయిలెట్ సదుపాయాలు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని, దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.రైతులకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.రైతులు పత్తి పంటను జిన్నింగ్ మిల్లు లేదా పత్తి కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లే ముందు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా తప్పనిసరిగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు.స్లాట్ బుకింగ్ చేయని రైతుల పత్తిని కొనుగోలు కేంద్రంలో స్వీకరించరని స్పష్టం చేశారు.ఈ చర్య రైతుల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండటానికి, జిన్నింగ్ మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా ప్రతిరోజు పరిమిత సంఖ్యలో పత్తి లాట్లు స్వీకరించేందుకు ఉద్దేశించిందని తెలిపారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి అమ్మవద్దని, ప్రైవేట్ వ్యాపారులు లేదా మధ్యవర్తుల వాగ్దానాలకు లోనుకాకూడదని స్పష్టంచేశారు.పత్తి పంట తేమ శాతం పై కరపత్రాలు, అవగాహన ప్రచారం విస్తృతంగా చేపట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అగ్నిప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని,

నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని తెలిపారు.రైతులు 'కప్పాస్ కిసాన్ యాప్' ద్వారా రిజిస్టర్ అయి, స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తిని అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, జిల్లా అగ్నిపక అధికారి వి సతీష్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు,జిల్లా తూనికలు కొలతల అధికారి శ్రీలత, రవాణా శాఖ అధికారి సంధాని,సీసీఐ అధికారులు,జిన్నింగ్ మిల్లు యజమానులు, మార్కెట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా విధులు నిర్వహించండి మాజీ సర్పంచ్ శిరిగిరి రాంభూపాల్ రెడ్డి.



**శిరివెళ్ల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ప్రజా క్షేమం కోరీ ఆశయానికి అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా విధులు నిర్వహించాలని కామినేని పల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. కామినేని పల్లె గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్నటువంటి భూ రీ సర్వే పై గ్రామ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని రైతులకు హక్కుదారులకు సమస్యలు ఎదురయ్యే విధంగా రీ సర్వే సిబ్బంది అధికారులు విధులు నిర్వహించారని అన్నారు. తమ గ్రామానికి సంబంధించి ఆర్ ఓ ఆర్ రికార్డులో 1 వ సర్వే నెంబర్ నుండి 51వ సర్వే నెంబర్ వరకు పేజీలు లేకపోవడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. స్థానిక రీ సర్వే టీం లో ఉన్నటువంటి కొందరు విలేజ్ సర్వేయర్లు రైతులకు సమాచారం ఇవ్వకుండానే పొలాల వద్దకు వెళ్లి సర్వే చేశారని తద్వారా విస్తీర?ంలో హెచ్చుతగ్గులు వచ్చాయని మరికొందరి రైతులవి రీ సర్వే రికార్డులలో పొందుపరచమని గత 20 రోజుల

## దరఖాస్తుదారులకు సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలి



**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రొహిబిషన్,ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు బుధవారం జిల్లా ఎక్సైజ్ కార్యాలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన 2025%--%27 సంవత్సరాల ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియను పర్యవేక్షించి,సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలని ఆయన ఆదేశించారు.అభ్యర్థులు సౌకర్యవంతంగా దరఖాస్తు చేసుకునేలా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచడం,అప్లికేషన్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన చలానాలను సమయానికి జనరేట్ చేయడం మరియు దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాస్, భూపాలపల్లి,కాటారం,ములుగు,ఏటూరునాగారం స్టేషన్ల ఎక్సైజ్ సి.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




## నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ,నామినేషన్లు స్వీకరణ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ బుధవారం టెలి కానారేన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 6 జడ్పిటిసి, 58 ఎంపిటిసి స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో గన్ పూర్, చిట్యాల, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్ల పల్లి, టేకుమట్ల మండలాలకు జరుగనున్నట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి జడ్పిటిసి లకు 6, ఎంపిటిసిలకు 19 మంది రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు.నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్లు దూరం వరకు ఎన్నికల సంగం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి విరుద్ధ చర్యలు చోటు చేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులు అధికారులకు సూచించారు. అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్లు స్వీకరణకు విడివిడిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ఓటరు జాభితా ప్రదర్శించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా,శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ టెలికాన్ఫర్లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఏ ఎస్ పి నవీన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి ఎన్నికల కమిషనర్



**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని తెలిపారు.జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుమిదిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించి నోటిఫికేషన్ జారీ,నామినేషన్ల స్వీకరణ,పరిశీలన,ఉపసంహరణ తదితర అంశాలపై సమీక్షించారు.భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, ఏఎస్పి నవీన్ కుమార్, డిపిఓ శ్రీమతి శ్రీలత, డిపిఆర్వో శ్రీనివాస్, సీపీఓ బాబురావు తదితర అధికారులు ఈ వీడియో కానారేన్స్‌లో పాల్గొన్నారు.జిల్లాలో 6 జడ్పిటిసి మరియు 58 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు.నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోనే జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎంపిటిసి ఎన్నికల కోసం 19 రిటర్నింగ్ అధికారులను, జడ్పిటిసి ఎన్నికల కోసం 6 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు.నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ స్పష్టం చేశారు.

## భూ కబ్జాకు పాల్పడిన హోంగార్డుపై చర్యలు తీసుకోవాలి

**పక్షవాతం వచ్చి, మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి నుండి రిజిస్ట్రేషన్ చేపించుకున్న హోంగార్డ్**
**తమ భూమి తమకు ఇప్పించాలని, పట్టా చేపించి ఇవ్వాలని బాధితుల ఆవేదన**



**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** పక్షవాతం వచ్చిన వ్యక్తి దగ్గర నుండి పట్టా చేయించుకుని భూ కబ్జా చేసిన హోంగార్డుపై చర్యలు తీసుకోవాలి. రేగొండ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన దాట్ల ఐలయ్య హనుమకొండలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన నవీండ్ల శంకర్ అనే వ్యక్తి పక్షవాతం వచ్చి అనారోగ్యానికి గురయ్యాడు. మతిస్థిమితం లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఇదే అదునుగా భావించిన హోంగార్డ్ ఐలయ్య శంకర్ పేరు మీద ఉన్న పట్టాను తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించుకున్నాడు. తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని గ్రామంలో పెద్ద మనుషులు చెప్పిన, శంకర్ కుటుంబ సభ్యులు కాళ్లు ఏళ్ళు మొక్కిన వినకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితులు తెలిపారు. పట్టా చేపించకుండా అమాయకులైన శంకర్ కుటుంబ సభ్యులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ భూమి తమకు పట్టా చేపించి ఇవ్వాలని శంకర్ భార్య విజ్ఞప్తి చేస్తుంది. నవీండ్ల శంకర్ కు ఇద్దరు ఆడపిల్లలు ఉండగా అతను మంచానికే పరిమితమయ్యాడు. భూమిని అమ్ముకొని శంకర్ ఆరోగ్యాన్ని బాగు చేయాలని చూస్తున్నప్పటికీ పట్టా లేకపోవడంతో ఎవరు కొనడం లేదని శంకర్ భార్య ఆవేదన వ్యక్తం చేస్తుంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,రెవెన్యూ అధికారులు, పోలీసులు స్పందించి హోంగార్డు పై చర్యలు తీసుకొని, మతిస్థిమితం లేని శంకర్ భూమిని వారి కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్ చేపించి ఇయ్యాలని బాధితులు కోరుతున్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై న్యాయస్థానంలోనే దాడి చేయడంపై తీవ్రంగా ఖండించారు.న్యాయ వ్యవస్థ స్వాతంత్రత ప్రజాస్వామ్య విలువలపై దేశ న్యాయ సంస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న వారిపై దాడి చేసి భయపెట్టే నీచమైన ప్రయత్నాన్ని ఖండించడానికి మాటలు సరిపోవడం లేదు ఇది దేశ చరిత్రలో చీకటి రోజు ఇలాంటి భారత న్యాయ వ్యవస్థ రాజ్యాంగం పై జరిగిన దాడిగా ఖండించారు.దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య,మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి,మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య,ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు దూడపాక శ్రీనివాస్,తిక్క రవి,ఇంజపెల్లి రవికుమార్,యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ దూడపాక పున్నం,మూల రఘు,పెండేలా తిరుపతి,సామర్ల సంపత్,ఆలూరు వీరస్వామి,చిట్యాల భద్రయ్య,ఎన్నేళ్ల సతీష్ పాల్గొన్నారు.



## అక్రమ మొరం దందా..

**పట్టించుకొని అధికారులు..**
**సొమ్ము చేసుకుంటున్న అధికారులు..**
**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య**





**భూపాలపల్లి అక్టోబర్ 08 పల్లె వెలుగు ప్రతినిధి:** చిట్యాల మండలంలోని నవాబ్ పేట గుట్టల్లో అక్రమ మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలు గా విలసిల్లుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్రమంగా మొరం తవ్వుతున్న గుట్టలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలను కొంతమంది వారి అక్రమ సంపాదన కోసం మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ఈ దందా ఇలాగే కొనసాగితే పర్యావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత తతంగం జరుగుతున్న సంబందిత అధికారులు పట్టించుకోవడం లేదని,ఇకనైనా జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులు స్పందించి అక్రమ మొరం తరలిస్తున్న వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# దీర్ఘకాలిక ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపడుతూ నూతన ఒరవడి కి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి...





## పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి..!

**వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో, అక్టోబర్ 8 : పల్లె వెలుగు**

జిల్లా లో దీరికాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వై ఎస్ ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక ద ృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందు లో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో..ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించారు.. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,జేసీ అదితి సింగ్ తో కలసి ప్రజాపిర్యాదులను పునఃపరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి.. ఇందు లో భాగంగా దీరికాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక ద ృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి... ఇందుకు ఆర్ డి ఓ లు వారి పరిధి లో గల మండలాల వారీ గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ, భూ సమస్యలు,కోర్టు వ్యవహారాలు,కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు.

వీటి తో పాటు గా .రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కి ఈ జిల్లా కు సంబంధించి అందిన పిర్యాదులను మరియు రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా... ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంత ృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా క ృషి చేస్తున్నారు.. దీరికాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధి లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ...కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించడం జరిగింది. వై ఎస్ ఆర్ కడప జిల్లా లో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న క ృషి కి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు.. ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ క ృష?,అన్ని మండలాల తహాశీల్దార్లు, ఆర్ఐ లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు..

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

### ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8 పల్లె వెలుగు** గ్రామాలలో అందరూ ప్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి శాంతియుతంగా జీవించాలని అలాకాకుండా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తిసుకుంటామని ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. బుధవారం ఆళ్లగడ్డ డివిజన్ కొలిమిగుంట్ల పి ఎస్ పరిధి లోని చింతలయపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించ్చారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు కొలిమిగుంట్ల సి ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి "పల్లె నిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనారు. గ్రామ ప్రజలకు ఫ్యాక్షనిజం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణ నష్టం, కుటుంబాల వినాశం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫ్యాక్షన్ కలహాలకు దూరంగా ఉండి, శాంతియుతంగా జీవించాలనే సూచనలు చేశారు.గ్రామ సమస్యలు, వర్గ వివాదాలు, ఫ్యాక్షనిజం కారణంగా జరిగే అల్లర్లు, హత్యలు వంటి చర్యల వల్ల వ్యక్తులు మాత్రమే కాకుండా కుటుంబాలూ నష్టపోతాయని హెచ్చరించారు. ఫ్యాక్షన్ సంబంధిత కార్యకలాపాలకు దూరంగా ఉండి, గ్రామంలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పాలని గ్రామ ప్రజలను కోరారు.అనంతరం గ్రామంలోని రౌడీషీటర్లకు మళ్లీ నేర కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# సుప్రీం ఏజెన్సీ టెండర్ రద్దు చేసి చర్యలు తీసుకోవాలని



**కడప జిల్లా బ్యూరో అక్టోబర్ 8 పల్లె వెలుగు** ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా200 మంది సెక్యూరిటీ సూపర్వైజర్స్ లు వర్కర్లను నడిరోడ్డు మీద వదిలేసిన సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారు అంబేద్కర్ రెసిడెన్షియల్ సొసైటీ అధికారులు!!!వివరాలలోకెళితే రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలు 198 స్కూలు ఉన్నాయి. ఈ స్కూళ్లలో సెక్యూరిటీ గార్డులు మరియు సూపర్వైజర్లుగా 1100 మంది వర్కర్స్ పనిచేస్తున్నారు!!ప్రస్తుతం దాదాపు 200 మంది సూపర్వైజర్లను సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారు అంబేద్కర్ రెసిడెన్షియల్ సొసైటీ వారు వారిని తొలగించడం జరిగినది!!!కూటమి ప్రభుత్వం తొలగించిందని ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా ప్రచారం చేస్తున్న సేవ సుప్రీం ఏజెన్సీ వారు. ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేయడం. ప్రభుత్వానికి సంబంధం లేక పోయినప్పటికీ. ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేయడం ఇది సమందేశం కాదని తెలియజేస్తున్నాం!!కూటమి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు వీటిని గమనించి తొలగించిన రెండు వందల మంది సెక్యూరిటీ సూపర్వైజర్ లను విధుల్లోకి తీసుకునే విధంగా క ృషి!! చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నటువంటి సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాం!!2019 సంవత్సరంలో సేవా సుప్రీం వారు గత టిడిపి హయాంలో టెండర్ ద్వారా వర్కర్లను అంబేద్కర్ రెసిడెన్షియల్ స్కూళ్లకు నియమిస్తామని టెండర్ తగ్గించుకోవడం జరిగినది!! అప్పటినుండి ఇప్పటివరకు ఆరు సంవత్సరాలుగా వర్కర్లతో ఎట్టి చాకిరి చేపిస్తున్న సేవా సుప్రీమ్ ఏజెన్సీ వారని ఈ సందరరేగా ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వస్తున్నాము!! విషయమేమనగా ప్రభుత్వ నిబంధనలను ప్రకారం లేబర్ చట్టాల ప్రకారం ప్రభుత్వం వర్కర్స్ కు ఇచ్చే వేతనాలు ఆలస్యం అయినప్పటికీ ప్రతినెల మేమే చెల్లిస్తామని ప్రభుత్వానికి నమ్మబలికి అగ్రిమెంటు చేసుకోవడం జరిగినది!!అదేవిధంగా ఉద్యోగంలోకి జాయిన్ చేసినప్పుడు వారికి ఉద్యోగ భద్రత కొరకై ఆర్డర్ కాపీలు ఇస్తారు. కానీ ఆర్డర్ కాపీలు కానీ ఈపీఎఫ్ కానీ ఈఎస్ఐ కానీ సక్రమంగా చెల్లించకపోగా. ఐదు నెలలకు ఒకసారి ఆరు నెలలకు ఒకసారి. అరాకొర జీతాలు ఇస్తూ వారి ఉద్యోగ భద్రతను గాలికి వదిలేస్తూ!!ఒక్కొక్క వర్కర్ పైన ఐదు వేల చొప్పున నెలకు నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలు సేవా సుప్రీం ఏజెన్సీ ఖాతాకు మళ్ళించుకోవడం గమనార్హం!!వీటి పైన ఎవరైనా వర్కర్లు ప్రశ్నిస్తే వారిని తొలగించడం వారి ప్లేస్ లో ఇతరులను నియమించడం!!దుర్మార్గమైన చర్యకు పాలపడుతున్న సేవా సుప్రీం ఏజెన్సీ వారు!! అంతేకాకుండా 26 జిల్లాలలో మేనేజర్లను సేవా సుప్రీం ఏజెన్సీ నియమించి మీకు ఉద్యోగ భద్రత చాలా బాగా ఉంటాదని వర్కర్లను నమ్మ పలికి వర్కర్లతో 50 వేల నుండి లక్షల రూపాయలు సేవా సుప్రీం ఏజెన్సీ వారు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు అనే విషయం పలుమార్లు సోషల్ మీడియాలో పత్రికా ప్రకటనలు వచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకుండా సేవా సుప్రీం ఏజెన్సీ వారితో కుమ్మక్కై అధికారులు కూడా వర్కర్లను మోసం చేస్తున్నారని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం!! పై తెలిపిన వాటిపైన 26 జిల్లాలలో ఉన్నటువంటి వర్కర్లను తీసుకొని చలో విజయవాడ కార్యక్రమం పెట్టి సోషల్ వెలేరే మినిస్టర్ గారి ద ృష్టికి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ద ృష్టికి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ద ృష్టికి. లేబర్ మినిస్టర్ గారి ద ృష్టికి. కార్మిక శాఖ చైర్మన్ గారి ద ృష్టికి. తీసుకెళ్తామని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం.. సేవా సుప్రీం ఏజెన్సీ సెక్యూరిటీ సూపర్వైజర్ గా నియమించుకోవడానికి అలాగే సేవా సుప్రీం ఏజెన్సీ ఏజెంట్స్ వారు ఉద్యోగం ఇవ్వడానికి ఒక్కొక్కరి దగ్గర నుంచి లక్షల నుండి అభ్యర్థుల దగ్గర నుంచి వసూలు చేయడం కూడా జరిగింది వీరికి సరైన జీతం కూడా ఇవ్వకుండా వీరికి కల్పించ వలసిన ఉద్యోగ భద్రత ఇవ్వకుండా వారికి ఇవ్వాల్సినటువంటి రాయితీలు కూడా ఇవ్వకుండా అనగా ప్రావిడెంట్ ఫండ్ మరియు ఈఎస్ఐ కార్డులు అపాయింట్మెంట్ లెటర్స్ అగ్రిమెంట్స్ ఇవి వేవి ఇవ్వకుండా వందలాదిమంది నిరుద్యోగులను సేవా సుప్రీం ఏజెన్సీ వారు మోసం చేసి పబ్బం కడుపుతున్నారు ఇటువంటి ఏజెన్సీని రద్దు చేసి చర్యలు తీసుకోవలసినదిగా కూటమి ప్రభుత్వాన్ని సేవా సుప్రీం ఏజెన్సీకి గురైన బాధితులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు ఉద్యోగం లోకి తీసుకొని పక్షంలో వందలాదిమంది ఉద్యోగులతో మరియు ప్రజా సంఘాలతో కలసి సేవా సుప్రీం ఏజెన్సీ ఏజెన్సీ పై కార్యాలయం ముట్టడి జరుగుతుందని తెలియజేస్తున్నాము అని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షులు కోరుతున్నారు..

# జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ కేఎస్ జవహర్.

### మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప జిల్లా చీఫ్ బ్యూరో, అక్టోబర్ 8 పల్లె వెలుగు** తొలిసారి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ కేఎస్ జవహర్ ను బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.అంతకుముందు ఎస్సీ కమిషన్ చైర్మన్ మధ్యాహ్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకోగా జిల్లా అధికారులు, స్థానిక నేతలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారుఎస్సీ కమిషన్ చైర్మన్ పలువురు ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్, ఎస్సీ నాయకులతో భేటీ అయ్యారు. అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆయన కలిసిన వారిలో కడప ఆర్డిఓ జాన్ ఐర్విన్, సోషల్ వెలేరే డిడి సరస్వతి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, డీఎస్పీలు, ఎమ్మార్పీఎస్ విహెచ్ పి ఎస్ నాయకులు,స్థానిక నేతలు,తదితరులు ఉన్నారు

# సాంస్కృతిక కళా బ ృందంచే సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 08 పల్లె వెలుగు** గ్రామాలలో నెలకొన్న పరిసరాల పరిశుభ్రత, మూఢ నమ్మకాలు, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక రుగ్మతల వంటి అంశాలపై బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్క ృతిక సారధి విభాగం దర్శనం యుగేందర్ కళాబ ృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దర్శనం యుగేందర్, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, బొడ్డు కుమారస్వామి, మునికుంట్ల ఐలేష్ కుమార్, భక్కీ యాదయ్య, ఆరేపల్లి నరేష్, పందుల బిక్షపతి, కొదమూరు కీర్తి, డాంకీ రోజా, వజ్జా రాజ్యలక్ష్మి తదితర కళాకారులు పాల్గొన్నారు.

# మహానందిలో ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుక



## బలమైన హిందూ సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలి రాష్ట్ర కార్యకారిణి యుగంధర్

**మహానంది అక్టోబర్ 08పల్లె వెలుగు–** మహానంది పుణ్యక్షేత్రంలో రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ మహానంది ఖండ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు.ఆర్ఎస్ఎస్ ఆవిరవించి 100 వసంతాలు పూర్తయిన సందరరేగా విజయదశమి ఉత్సవ వేడుక నిర్వహించారు.ముందుగా ఆర్ఎస్ఎస్ ప్రముఖులు భగవత్ ధ్వజం ఆవిష్కరించారు.రాష్ట్ర కార్యకారిణి యుగంధర్ మాట్లాడుతూ డా.కేశవరావు బలిరామ్ హెడ్గే వార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ను 1925 సంవత్సరంలో విజయదశమి పర్వదినాన స్థాపించారన్నారు.సమరసతతో కూడిన సంఘటిత భారతదేశాన్ని స్థాపించాలన్న సంకల్పంతో ప్రారంభించారన్నారు. హిందూ సమాజం మేల్కొని దేశం కోసం ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములు అవుతున్నారని ఇది శుభ పరిణామం అన్నారు.శతాబ్ది ఉత్సవాలలో సంఘము ఒక ఐదు రకాల పంచ పరివర్తన కార్యక్రమాలను ఎంచుకుందన్నారు.సామాజిక సమరసత అంటే హిందూ సమాజంలో ఉన్న అంటరానితనాన్ని పోగొట్టాలని ,ప్రతి ఒక్కరూ కూడా స్వదేశీ భావాలు కలిగి ఉండాలి అంటే స్వదేశీ వస్తువులనే ఎక్కువగా మన ఇంట్లో వాడాలన్నారు.పౌర విధులు అందరూ పాటించాలి ఉదాహరణకు ట్రాఫిక్ నియమాలను పాటించడం ఎవరిని ఇబ్బందికి గురి చేయకుండా ఉండడం,, హిందుత్వంలో కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.ఉదాహరణకు వారంలో కనీసం ఒకరోజు అందరూ గుడికి వెళ్లడం కలిసి భోజనం చేయడం,కలిసి భోజనం చేయడం.,పర్యావరణ పరిరక్షణ ఉదాహరణకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం,నీటిని పొదుపుగా వాడడం,చెట్లను నాటడం వాటిని సంరక్షించడం ఇలాంటి పనులు ప్రతి ఒక్కరు చేయడం ప్రారంభించాలని,అప్పుడే దేశం బలోపేతం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి శ్రీనివాస్, నంద్యాల జిల్లా సంఘచాలక్ ,మహానంది దేవస్థానం పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,లక్కాకుల చిన్న కాశయ్య,ఖండ కార్యవాహ, ఎనకండ్ల మధు,మహానంది మండల ప్రముఖ, ప్రముఖులు,ఆర్ఎస్ఎస్ సేవకులు,తదితరులు పాల్గొన్నారు.



# చిలక శాస్త్రం... ప్రజల తలరాతను మారుస్తుందా?

### అభివ ృద్ధి చేస్తారని ఓట్లు వేస్తే.. చిలకశాస్త్రం అడుగుతున్నా ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే చిలక శాస్త్రం పై సర్వత్ర విమర్శలు



**ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 8, పల్లె వెలుగు** బుధవారం ఆదోని మార్కెట్ యార్డ్ లో ఇస్కాన్ సంస్థ రైతులకు అందిస్తున్న భోజన సదుపాయాన్ని ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. ప్రారంభం అనంతరం అటువైపుగా వెళ్తున్న ఎమ్మెల్యే పార్థసారథికీ చిలకశాస్త్రం చెప్పేవారు కనిపించడంతో అక్కడికి ఎమ్మెల్యే వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే వెంటనే చిలక శాస్త్ర చెప్పే వ్యక్తితో ఆదోని భవిష్యత్తు గురించి అడగడంతో అక్కడ ఉన్న వారంతా అవాక్కయ్యారని చెప్పవచ్చు. ఎందుకంటే ఎవరైనా చిలక శాస్త్రం చెప్పించుకోవాలంటే వారి భవిష్యత్తు గురించి చెప్పించుకుంటారు కానీ మన ఎమ్మెల్యే ఆదోని భవిష్యత్తు గురించి అడగడంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో కామెంట్ల వర్షం కురిసింది అని తెలుస్తుంది. ఇదేంటి ఆదోని ఎమ్మెల్యేకీ ఓట్లు వేసి గెలిపిస్తే ఈయన ఏమో చిలకశాస్త్రం అడిగి ఆదోని అభివ ృద్ధి చెందుతుందా అని అడుగుతున్నారని, చిలక శాస్త్రం నమ్మి అభివ ృద్ధిలో అడుగు వేస్తే మాత్రం ఎమ్మెల్యే పప్పులో కాలు వేసినట్లే అని పలువురు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. ఆదోని మార్పు కోసం ఎమ్మెల్యేను ఎంతగానో నమ్మిన ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. చిలకశాస్త్రం ఏది చెప్తే అది నిజమైతే ఇక ప్రజలు,ప్రభుత్వాలు ఎందుకని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే చిలక శాస్త్రం చెప్తే చెప్పేవాళ్ల జీవితం ఎప్పుడో మారిపోయేదని అది మరిచిన ఎమ్మెల్యే ఆదోని అభివ ృద్ధి చెందుతుందా అని అడగడం అక్కడే ఉన్న వారంతా నవ్వుకోవడం జరిగింది.. ఇప్పటికైనా ఎమ్మెల్యే ఇలాంటి ట్రిక్స్ వదిలి ఆదోని అభివ ృద్ధిపై ద ృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# విద్యార్థి పై ఉపాధ్యాయుడు దాడి కేసులో విచారణ చేపట్టిన మదనపల్లె 2వ పట్టణ పోలీసులు .





**తల్లిదండ్రుల సమక్షములో విచారణ చేపట్టిన సి. ఐ. రాజారెడ్డి**

**విద్యార్థి శేషాద్రి రెడ్డి పై దాడి చేసి న సిబ్బంది వెంకటేష్ ను వెంటనే అరెస్ట్ చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ .**

**డిజిపి కీ, హెూం సెక్రటరీ కీ, హెూం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ కి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు .**

**లక్కీరెడ్డిపల్లె ప్రతినిధి అక్టోబర్ 8..పల్లె వెలుగు** తంబళ్లపల్లి నియోజవర్గం బి. కొత్తకోట సమీపంలోని గట్టు గ్రామపంచాయితి గట్ల వద్ద ఏర్పాటైనా రిషి వాటిక గురుకులం పాఠశాలలో ఫీజ్ చెల్లించలేదు అంటూ ఉపాధ్యాయుడి పైశాచికంతో కంటి చూపు కోల్పోయిన లక్కీరెడ్డిపల్లి మండలం కోణంపేట గ్రామపంచాయితీ కళాడివాండ్లపల్లి చెందిన కొండా శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి గత మాసం లో కంటి చూపు కోల్పోయిన కేసులో సోమవారం మదనపల్లి 2వ పట్టణ సి. ఐ. రాజారెడ్డి తల్లిదండ్రుల సమక్షంలో విచారణ చేపట్టారు. విచారణ లో భాగంగా విద్యార్థి శేషాద్రి రెడ్డి సి. ఐ. రాజారెడ్డి కి వివరిస్తూ వేద వ్యాస్ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే రిషి వాటిక గురుకులం లో భోధనేతర సిబ్బంది గా పని చేస్తున్న ఆర్ వెంకటేష్ అనే వ్యక్తి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి తండ్రి అమరనాథ రెడ్డి కీ ఫోన్ ద్వారా ఒక లక్ష ఫీజు చెల్లించలాంటూ ముందుగా తెలియజేసారు. రెండు రోజుల ఆలస్యం అవ్వడంతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై వెంకటేష్ అనే సిబ్బంది తన పైశాచికత్వంను ప్రదర్శిస్తూ రాయితో విద్యార్థి పై బలంగా కొట్టడంతో ఒక్క సారిగా కన్ను పై పడి కన్ను నుండి రక్త శ్రావం అయ్యినట్లు తెలిపారు. ఉన్నట్టుండి శేషాద్రి రెడ్డి అనే విద్యార్థి స్ప ృహ తప్పి పడిపోవడంతో పాఠశాల సిబ్బంది గుట్టు చప్పుడు కాకుండా సొంత వైద్యం చేయడంతో కుడి కన్ను లోని రేటినా పూర్తిగా జారిపోయి దెబ్బ తిన్నట్లు గమనించి,తండ్రి అమరనాథ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించ్చారన్నారు.హుటా హుటిన తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తరలించిన శేషాద్రి రెడ్డి కీ అక్కడ వైద్యులు పరీక్షల అనంతరం కంటికి ఆపరేషన్ చేయించ్చారన్నారు. అక్కడి నుండి విద్యార్థి శేషాద్రి రెడ్డి ని స్వగ్రామం అయిన లక్కీరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామం కాలాడివాళ్ళ పల్లెకు తీసుకొచ్చామన్నారు. పదో తరగతి వరకు సెప్టెంబర్ 7న విద్యార్థి పై దాడి చేయగా అదే నెల 14వ తేదీన విద్యార్థి శేష శ్రీ సభ్యులువిద్యార్థి శేషద్రి రెడ్డి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బి కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అక్కడి పోలీసులు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించకుండా ఆ పాఠశాల యాజమాన్యంతో కుమ్మక్కయి అక్కడ పనిచేసే భోధనేతర సిబ్బంది వెంకటేష్ పై మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపుకొని ఇప్పటి వరకు ఆ పాఠశాలపై గాని, వెంకటేష్ ను గాని ఇప్పటి వరకు అరెస్ట్ చేయకుండా ఎటువంటి చర్యలు తీసుకోలేదాన్నారు. ఈ తంతు ఇలా కొనసాగుతున్న నేపథ్యంలోనే పాఠశాల యాజమాన్యంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో పాటు , డిజిపి కీ, హెూం సెక్రటరీ కీ, హెూం మంత్రి కీ, ఉమెన్ మినిస్ట్రీ సెంట్రల్ తో ఫోన్ ద్వారా తెలపడం తో పాటు వాట్సప్ ద్వారా రిటర్న్ కంప్లైంట్ ఇవ్వడం, నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్( ఎన్ సి పి సి ఆర్ ) కీ పిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు శేషాద్రి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోకుండా నిందితుడు వెంకటేష్, పాఠశాల యాజమాన్యం ను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం స్టేట్, సెంట్రల్ సెంట్రల్ వారికి తప్పుడు సమాచారం అందిస్తూ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఇంతటితో ఈ కేసు వదిలేయకపోతే విద్యార్థి శేషాద్రి రెడ్డి ని, తండ్రి అమర్నాథరెడ్డిని ఇద్దరిని లేకుండా చేస్తామంటూ అదే పాఠశాల లో చదువుకునే మరొక విద్యార్థి తండ్రి పాఠశాల తరపున వంత పాడుతూ కాలాడి వాండ్ల పల్లెకు వచ్చి బాధితుడు శేషాద్రి రెడ్డి చెవిన వేసినట్లు తెలిపారు. దీంతో శేషాద్రి రెడ్డి తన తండ్రికి జరిగిన విషయం తెలియజేయడంతో తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రంలో ఏ బిడ్డకు జరగకూడదు అనే నినాదంతో కేసును పై వారికి ఇవ్వడం జరిగిందాన్నారు. అనంతరం విచారణ పేరుతో మదనపల్లె నుండి వచ్చిన సిఐ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి కాలాడివాండ్లపల్లెకు వచ్చి బాధితుడు విద్యార్థి శేషాద్రి రెడ్డిని ఇంట్లో నుండి బయటికి బలవంతంగా లాక్కెళ్ళే ప్రయత్నం చేయగా విద్యార్థి శేషాద్రి రెడ్డి భయభ్రాంతులకు గురై కుప్పకూలిపోయినట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విచారణ పేరుతో విద్యార్థి శేషాద్రి రెడ్డి పై బలవంతం చేస్తున్న సిఐ గోపాల్ రెడ్డి వీడియోలను స్థానికులు తీయడంతో చాటు మాటుగా డ్రెస్సు మార్చుకునే ప్రయత్నం చేసి అక్కడనుండి జారుకున్నట్లు తెలిపారు.ఇప్పటికైన ఎటువంటి అనుమతులు లేని ఆ పాఠశాల ను మూసివేసి, పాఠశాల యాజమాన్యంను అదుపులోకి తీసుకోని, నిందుతుడు వెంకటేష్ ను జైలుకు పంపాలని వారు కోరారు. తన బిడ్డకు జరిగిన అన్యాయం పై న్యాయపోరాటానికైనా తాను సిద్ధంగా ఉన్నానని విద్యార్థి శేషాద్రి తండ్రి అమర్నాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు జిల్లా ఎస్పీ నిందితులను అదుపులోకి తీసుకునేలా చొరవ చూపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.





## కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

**ఔషధ దుకాణాల కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 పల్లె వెలుగు** జిల్లాలోని ఔషధ దుకాణాల్లో కాలం చెల్లిన, నిషేధిత మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ హెచ్చరించారు కలెక్టర్ లక్ష్మీశ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఔషధ విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఔషధ దుకాణాల కార్యకలాపాలపై ఆరా తీశారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనముతో నిబంధనల మేరకు దుకాణాలు నిర్వహించేలా నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. అనుభవం లేని వ్యక్తులు మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏ దుకాణంలోనైనా ఫార్మసిస్టులు లేకుండా ఔషధాలు విక్రయిస్తే చర్యలు తప్పన్నారు. తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ఫార్మసిస్టులు ఔషధాలు అందించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని.. ఎప్పటికప్పుడు తనిఖీలకు సంబంధించి నివేదికలు అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు

## జి ఎస్ టీ పై సదస్సు




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 8పల్లె వెలుగు**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు గాయత్రి ఆధ్వర్యంలో, 2.0, ాబజూవతీ +ూ -ాబజూవతీ ూఖజఱఅస్త్రం%, దీనిపై అవగాహన సదస్సు నిర్వహించారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డు సచివాలయం, నుండి వెలోరే డిపార్ట్మెంట్ ఆఫీసర్ చెన్నకేశవ రెడ్డి, మౌలాలి హాజరు అయ్యారు, విద్యార్థులకు జి ఎస్ టీ పైన అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగానే గత మూడు రోజులుగా విద్యార్దినీ విద్యార్థులకు, పెయింటింగ్ పోస్టర్స్, వ్యాసరచన మరియు వక్త ృత్వము పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులకు సత్కరించాము, ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా గంగన్న అధ్యాపకులు,నాగ మస్తాన్, కాశీ విశ్వనాథ్, వెంకటేష్ కుమార్,వెంకట సుబ్బయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## మార్కెట్ సెక్రటరీ తీరు మారాలి



**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 8,పల్లె వెలుగు** ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ తీరు మారాలని జనసేన నాయకులు అన్నారు. బుధవారం మార్కెట్లో ఇస్కాన్ సంస్థ రైతుల అందిస్తున్న భోజన సదుపాయాన్ని ఎమ్మెల్యే పార్థసారథి అధ్యక్షతన మార్కెట్ యార్డ్ చైర్మన్ జిందే శారద ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమం కావడంతో అధికారులు హుటాహుటిన ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టారు. నూతనంగా ఏర్పడిన పాలకమండలి సభ్యులందరినీ పిలిచాల్సిన సెక్రెటరీ అదేం పట్టించుకోకుండా తూతూ మంత్రంగా కొందరు మాత్రమే ఆహ్వానించడంతో జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమనెందుకు పిలవలేదని తాము డైరెక్టర్లు గా ఉన్నాము కదా అని అధికారులకు ప్రోటోకాల్ తెలియదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రారంభోత్సవం ముందు ఏర్పాటుచేసిన బ్యానర్లో తమ జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప ఫోటో లేకపోవడంతో మరింత కోపద్రులైన జనసేన నాయకులు ఏకంగా సెక్రెటరీ కార్యాలయంలోకి వెళ్లి మీరు ఎలా మా పార్టీ ఇంచార్జ్ ఫోటో వేయలేదని నిలదీశారు. కానీ సెక్రెటరీ ఇది అధికారిక కార్యక్రమం ఇందులో ప్రోటోకాల్ వాళ్లు మాత్రమే ఉంటారని ఎంత చెప్పినా వాళ్లు వినకుండా తమ ఇంచార్జ్ ఫోటో ఉండాలని మొండిగా వాదించడంతో సెక్రెటరీ చేసేదేం లేక నెక్స్ట్ టైం ఇలా జరగకుండా చూస్తామని సమాధానం ఇచ్చాడు. కానీ సెక్రటరీ తీరు వల్ల టిడిపి పార్టీకి చెందిన డైరెక్టర్లు కూడా పూర్తిగా అసంత ృప్తి చెందినట్లు తెలుస్తుంది.

## వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని అధికారులకు సూచన




**ఎన్టీఆర్ చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాయకాపురంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గ ృహాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తాగునీరు అందిస్తున్న వ్యవస్థను పరిశీలించారు. తాగేందుకు మినరల్ వాటర్ అందిస్తున్నామని వసతి గ ృహ అధికారులు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ ఆవరణలోని కిచెన్ గార్డెన్ పరిశీలించి.. గార్డెన్ అభివ ృద్ధికి అవకాశం ఉన్నందున ఆ దిశగా ద ృష్టి సారించాలని ఆదేశించారు. పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు. ఈ మధ్య ఎవరైనా విష జ్వరాలు లేదా డయేరియా బారిన పడ్డారా అని అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లతోపాటు మిగిలిన అన్ని వసతులు సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని.. పరిశు భ్రతకు ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. వసతి గ ృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట వసతి గ ృహ సంక్షేమ అధికారులు కె.సరోజ గ్రేస్, పి. సుజాత ఉన్నారు.

## ఉపాధి హామీలో పారదర్శకతకు ముఖ ఆధారిత హాజరు

**- త్వరితగతిన శ్రామికుల ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తిచేయండి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 8పల్లె వెలుగు** ఉపాధి హామీ పథకంలో పారదర్శకతను మరింత పెంచేందుకు, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా చేసేందుకు వేతనదారుల ముఖ ఆధారిత హాజరు ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆధార్ డేటా, ఈ-కేవైసీతో ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ లక్ష్మీశ ఎంపీడీవోలు, డ్వామా అధికారులు, సిబ్బందితో కలెక్టరేట్ నుంచి వీడియో కానారేన్స్ నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులను సమీక్షించడంతో పాటు పథకం అమల్లో పురోగతిపై దిశానిర్దేశం చేశారు. ఈ సందఠరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉపాధి శ్రామికుల ముఖ గుర్తింపు హాజరు నమోదుకు సంబంధించిన ఫేస్ - ఆర్డీ అండ్ ఎన్ఎంఎంఎస్ యాప్ను ఫీల్డ్ అసిస్టెంట్లు డౌన్లోడ్ చేసుకునేలా ఎంపీడీవోలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించేందుకు అవసరమైన ప్రణాళికపై ద ృష్టిసారించాలన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు చూస్తే సగటు వేతనం విషయంలో గంపలగూడెం, కంచికచెర్ల, జగ్గయ్యపేట మండలాలు మొదటి మూడుస్థానాల్లో నిలిచాయని.. ప్రతి మండలం ఈ విషయంలో ప్రగతి చూపేందుకు క ృషిచేయాలన్నారు. జిల్లాలో 2025-26లో 4 వేల ఎకరాల ఉద్యానపంటల సాగును లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటివరకు 3,745 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా మునగ సాగుకు 880 ఎకరాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఉద్యాన పంటల సాగుతో కలిగే ప్రయోజనాలను రైతులకు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది వివరించాలన్నారు. స్వరా?ంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకానికి సంబంధించి కీలక ప్రగతి సూచికల్లో (కేపీఐ) పురోగతిపైనా అధికారులు ద ృష్టిసారించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపట్టే సీసీ రోడ్లు, పశువుల షెడ్లు, మ్యాజిక్ డ్రెయిన్లపైనా చర్చించి, కలెక్టర్ లక్ష్మీశ సూచనలు చేశారు. సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము తదితరులు పాల్గొన్నారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

పల్లె వెలుగు

గురువారం 09-10 -2025

# శాసన వ్యవస్థ కమిటీలకు అధికారులు జవాబుదారితనం వహించాలి






## ఆదాయ వ్యయాలు ఖాతాల నిర్వహణ లో పారదర్శకత పాటించండి.....

## ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ కూన రవికుమార్

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో ఏడు ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై సమీక్ష

## ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన కమిటీ

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 పల్లె వెలుగు** ఖర్చు చేసే ప్రతి పైసా గురించి ప్రభుత్వ రంగ సంస్థలు శాసన వ్యవస్థకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని ప్రభుత్వ రంగ సంస్థల సంఘం చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఏడు ప్రభుత్వ రంగ సంస్థల పనితీరుపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరైన పియుసి చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పియుసి చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ.... సొసైటీలతో కలిపి రాష్ట్రంలో సుమారు 236 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయని చెప్పారు. వీటికి సంబంధించిన వార్షిక ఆడిట్ నివేదికలు, ఆదాయ, వ్యయాలు, వాటి ఖాతాల (అకౌంట్స్) పై కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. శాసన వ్యవస్థ స్టాట్యూటరీ కమిటీలలో ప్రభుత్వ లెక్కల సంఘం (పిఎసి), అంచనాల సంఘం, ప్రభుత్వ రంగ సంస్థల సంఘం (పియుసి) ఉన్నాయని చెప్పారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ సంస్థల సంఘం కాగితాలకే పరిమితమైందని, దీని గురించి సంస్థల ఉన్నతాధికారులకు కూడా అవగాహన ఉండడం లేదని అన్నారు. కొన్ని సంస్థల అధికారులు ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపీ సిపిడిసిఎల్, ఏపీ ఆయిల్ ఫెడ్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ల నివేదికలను కూలంకషంగా చర్చించారు. ఏపీ సీపీడీసీఎల్ కు ప్రభుత్వం, ప్రజల నుంచి అందాల్సిన బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సెక్యూరిటీ డిపాజిట్ మొత్తాన్ని ఎందుకు తిరిగి చెల్లించడం లేదని, ఎక్కువ వసూలు చేసి తక్కువ ఎలా తిరిగిస్తారని ప్రశ్నించారు? కమిటీ సభ్యుడు వసంత క ృష? ప్రసాద్ మాట్లాడుతూ.. కరెంటు తీగలు తక్కువ ఎత్తులో ఉండటంవల్ల జి. కొండూరు మండలంలో ఒకరు చనిపోయారని వీటిపై ద ృష్టి పెట్టాలని సూచించారు. మరో సభ్యుడు అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ.. విద్యుత్ ప్రమాదాలు జారకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కొన్ని సందరాల్లో మానవ ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటివి జరగకుండా చూడాలని చెప్పారు. ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ లిమిటెడ్(ఏపీ ఆయిల్ ఫెడ్)... లాభాల్లో కొనసాగుతుండటంపై ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ అభినందనలు తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిశ,ప్రభుత్వ రంగ సంస్థల సంఘం సభ్యులైన ఎమ్మెల్యేలు గౌతు శిరీష, అయితా బత్తుల ఆనందరావు,వర్ల కుమార్ రాజా, తెనాలి శ్రావణ్ కుమార్, వసంత క ృష? ప్రసాద్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, శాసనసభ సంయుక్త కార్యదర్శి సుబ్బారెడ్డి, సహాయ కార్యదర్శి నాగ మునెయ్య, విభాగాధికారి సతీష్, విజయవాడ ఆర్డీవో చైతన్య, డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఔషదాలు, జీవిత, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కలిగించాలి

### వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు చీఫ్, బ్యూరో అక్టోబర్, 8 పల్లె వెలుగు** ఔషదాలు, జీవిత, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం సాయంత్రం 'సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్' మూడవ వారం కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దీరకాలిక వ్యాధిగ్రస్తులు వినియోగించే ఔషదాలతోపాటు, కొన్ని ప్రధాన ఔషదాలు, జీవిత, ప్రమాద, ఆరోగ్య భీమాలపై జీఎస్టీ పూర్తిగా తొలగించారని, వీటిపై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగించేందుకు జిలాల్లోని పిహెచ్సి, సిహెచ్సి, ఏరియా ఆసుపత్రులలోను, మండల కేంద్రాలలోను అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా జీఎస్టీ ఫలాలు ద్వారా సామాన్య ప్రజలకు ఏ విధంగా ఉపయోగం కలుగుతుంది అనే అంశంపై వ్యాసరచన, వక్త ృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. నిర్వహించిన కార్యక్రమాలకు సంబందించిన ఫోటోలు, సమాచారం జీఎస్టీ వెబ్సైట్ లో పొందుపరచాలన్నారు. మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పురస్కార గ్రహీతలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి....

### వచ్చే ఏడాది మరిన్ని పురస్కారాలు అందుకోవాలి....

### స్వచ్ఛ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలి.....

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....




**రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 పల్లె వెలుగు** ప్రతీ ఒక్కరికీ స్వఛమైన తాగునీరు, మంచి ఆహారం ఎంత అవసరమో, మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పరిసరాలనూ పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వఛాంధ్ర సాధ్యమవుతుందని, స్వఛాంధ్ర ద్వారానే స్వరా?ంధ్ర సాకారం అవుతుందని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం స్వఛ్ ఆంధ్ర పురస్కారాల గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్తమ స్వఛ్ పంచాయతీగా రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్న లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, కె.ఎస్ క ృష?మాచార్యులు,రావులపాలెం డిపో మేనేజర్ వై వి వి ఎమ్ కుమార్ ను జిల్లా స్థాయిలో పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఎంపీడీవో నరేష్ కుమార్,కొత్తపేట సీహెచ్సీ డా. జి దుర్గాప్రసాద్,గోపాలపురం గవర్నమెంట్ హోమియో డిస్పెన్సరీ డా.అలుగుల రవి రాజశేఖర్, అవంతి ఫ్రోజన్ ఫుడ్స్ తరపున చిదంబరం, ఈతకోట ఎన్ఏసీఎల్ ఇండస్ట్రీస్ నుంచి భారతీకుమార్, మడికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ సుహాసినీరాణి,ఆలమూరు జీహెచ్ఎస్ బి.అప్పాజీ,జొన్నాడ అంగన్వాడీ కార్యకర్త గెద్దాడ ఆదిలక్ష్మి, ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు 596 మార్కులు సాధించిన కలవచర్లకు చెందిన విద్యార్థి పి మోహనక ృష?, విద్యార్థి సోదరి 590 మార్కులు సాధించిన కావ్యశ్రీ దుర్గలను ఘనంగా సత్కరించారు. స్వఛ్ పురస్కారాలను అందుకున్నవారిని మిగిలినవారు ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది నియోజకవర్గం నుంచి మరిన్ని పురస్కారాలు సాధించాలని అన్నారు.స్వఛ్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రతి గ్రామపంచాయతీ మొదలుకొని ప్రతి ఒక్కరు క ృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామక ృష?, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),గుత్తుల రాంబాబు,కేతా శ్రీను,ఈదాల సత్యనారాయణ మూర్తి,కొప్పిశెట్టి ప్రసాద్,గనిశెట్టి వీరేష్, కుసంపూడి రామక ృష?ంరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేశ చరిత్రలో ఏపీకి అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి



## రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇనోటెక్ డేటా సెంటర్ ఏర్పాటు

## రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు 11వ ఎస్ఐపీబీ ఆమోదం

## 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు

## మెగా ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు

## ఇప్పటి వరకూ 11 ఎస్ఐపీబీల ద్వారా రూ.7.07 లక్షల కోట్లు పెట్టుబడులు- 6.20 లక్షల ఉద్యోగ అవకాశాలు

**అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబరు 08:పల్లె వెలుగు** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఆకర్షించింది. అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ను గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇనోటెక్ ఇండియా లిమిటెడ్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. రూ. 87,520 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ డేటా సెంటర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన 11వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. విశాఖలోని తర్లువాడ, అడవివరం, అచ్యుతాపురం సమీపంలోని రాంబిల్లి వద్ద మూడు క్యాంపస్లలో రైడెన్ ఇనోటెక్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. విశాఖకు రానున్న కేబుల్ ల్యాండింగ్ స్టేషన్కు అనుసంధానంగా ఈ క్యాంపస్లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల ద్వారా రూ. 1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. దాదాపు 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశం..ఇంధన రంగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఏరో స్పేస్, ఆటోమొబైల్ మాన్యుఫాక్చరింగ్ రంగాలతో పాటు పర్యాటకానికి ఊతం ఇచ్చేలా ఆతిథ్య రంగానికి చెందిన ప్రాజెక్టులకు ఆమోదాన్ని తెలియచేసింది. రైడెన్ ఇనోటెక్ డేటా సెంటర్ ద్వారా దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ఏపీకి సాధించటంపై ఐటీ శాఖామంత్రి నారా లోకేష్కు ముఖ్యమంత్రి, మంత్రులు అభినందనలు తెలియచేశారు. క్వాంటం వ్యాలీ తరహాలోనే డేటా సెంటర్లు ఏపీకి టెక్నాలజీ గేమ్ చేంజర్గా మారతాయని అన్నారు. కేవలం 15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సతాలీతాలు ఇస్తున్నాయని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విశాఖ పారిశ్రామిక అభివ ృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎకనమిక్ కారిడార్ తరహాలోనే రాయలసీమకూ ఓ ప్రత్యేక కారిడార్ను ఏర్పాటు చేయాల్సి ఉందని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించారు. ఆమేరకు మూడు ప్రాంతాలను పారిశ్రామిక జోన్లుగా విభజించి అభివ ృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తూర్పుగోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ విశాఖ ఎకనామిక్ రీజియన్ను ఏర్పాటు చేస్తున్నామని అదే తరహాలో అమరావతి కేంద్రంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకూ ఒక ఆర్ధిక ప్రగతి రీజియన్ను , నెల్లూరు, రాయలసీమ జిల్లాలతో మరో ఎకనామిక్ డెవలప్మెంట్ రీజియన్లను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాయలసీమ ప్రాంతంలో ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్ సిటీలతో పాటు ఆటోమొబైల్ కారిడార్లు అభివ ృద్ధి అవుతున్నాయని సీఎం అన్నారు. వీటితో పాటు ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉన్న రాయలసీమ ఆగ్రో ప్రాసెసింగ్ హబ్గా మారుతోందని త్వరలోనే ప్రపంచ ప్రసిద్ధి చెందిన కేంద్రంగా ఈ ప్రాంతం మారుతుందని అన్నారు. అమరావతి రాజధాని నగరం క్వాంటం వ్యాలీతో నాలెడ్జి ఎకానమీ కేంద్రంగా మారుతుందని సీఎం అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లును కూడా అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా తయారు చేయాలని.. దీని కోసం ల్యాండ్ బ్యాంక్ను సిద్ధం చేసుకుని ప్రాజెక్టులను ఆహ్వానించాలని అన్నారు. రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు వచ్చినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అభివ ృద్ధిని ఎవరు అడ్డుకున్నా ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. తిరుపతిలో ఉన్న కలినరీ ఇనిస్టిట్యూట్ను డీమ్డ్ యూనివర్సిటీగా హోదా పెంచి వివిధ సంస్థలను అనుసంధానించాలని పేర్కొన్నారు. కూచిపూడి, థింసా లాంటి సంప్రదాయాలతో పాటు వివిధ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేసే అంశంపై ద ృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల విజయం సాధించిన విజయవాడ ఉత్సవ్ తరహాలోనే విశాఖ, రాజమహేంద్రవరం లాంటి చోట్ల కూడా ఉత్సవ్లను నిర్వహించాలని సూచించారు.

**మెగా పారిశ్రామిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు** అమెరికాలో వర్జీనియా నగరం డేటా వ్యాలీగా ఉందని.. ప్రస్తుతం విశాఖ కూడా రైడెన్, గూగుల్ ప్రాజెక్టులతో డేటా వ్యాలీగా రూపొందుతుందని ఐటీ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రికి వివరించారు. టీసీఎస్ సంస్థ కూడా ఇక్కడ త్వరలోనే క్యాంపస్ను ప్రారంభించనుందని.. ఒక్క విశాఖ నగరంలోనే 5 లక్షల మందికి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. ఐటీ సంస్థల్లు, అందులో పనిచేసే ఉద్యోగులకు హౌసింగ్తో పాటు రహదారులు, ఇతర మౌలిక వసతులు ఉండేలా ప్రణాళికలు చేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్తో స్థానిక టౌన్ షిప్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అనకాపల్లి నుంచి విజయనగరం వరకూ ఉన్న ప్రాంతాన్ని అభివ ృద్ధి చేసే అవకాశం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. వీటితో పాటు 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. రామాయపట్నం సమీపంలో వస్తున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీతో పాటు ఆర్సెలార్ మిట్టల్, రైడెన్ డేటా సెంటర్ లాంటి భారీ ప్రాజెక్టులు ప్రారంభం అయ్యే వరకూ పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక అధికారులను నియమించాలని అన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులకు లాజిస్టిక్స్ను ఇంటిగ్రేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని పారిశ్రామిక ప్రాంతాలు, నీటి సరఫరా, వినియోగం లాంటి అంశాలపై మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. 2028 నాటికల్లా జిందాల్ స్టీల్ ప్లాంట్ పూర్తి చేసేలా చూడాలని సీఎం పరిశ్రమల శాఖను ఆదేశించారు. ఎస్ఐపీబీ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పి.నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, అనగాని సత్యప్రసాద్తో పాటు సీఎస్ కె.విజయానంద్, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. 11వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు ఇవీలియాక్మే ఊర్జా ఒన్ లిమిటెడ్ - అనంతపురం జిల్లాలో సౌర విద్యుత్ ప్రాజెక్టులో రూ. 2 వేల కోట్ల పెట్టుబడి, 1380 మందికి ఉద్యోగాలు.టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ అనంతపురం జిల్లాలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు రూ. 2 వేల కోట్ల పెట్టుబడి, 1,380 మందికి ఉద్యోగాలు.చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విజయనగరం జిల్లాలో పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టు రూ. 12,905 కోట్ల పెట్టుబడి, 3వేల మందికి ఉద్యోగాలు ఆంప్లిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టు రూ. 15.10 కోట్లు పెట్టుబడి . రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ కర్నూలు జిల్లా ఓర్వకల్లు లో ఎఫ్ఎంసీజీలో రూ. 758 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు. గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ రూ. 208 కోట్ల పెట్టుబడులు, 66 మందికి ఉద్యోగాలు ఎస్వీఎఫ్ సోయా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 201 కోట్ల పెట్టుబడి, 436 మందికి ఉద్యోగాలు .ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 33 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు .దస్పల్లా అమరావతి హోటల్స్ అమరావతిలో రూ. 200 కోట్ల పెట్టుబడి, 400 మందికి ఉద్యోగాలువీఎస్కే హోటల్స్ రిసార్ట్స్ అరకు వ్యాలీలో రూ. 55 కోట్ల పెట్టుబడి, 98 మందికి ఉద్యోగాలు .శ్రీవేంకటేశ్వరా లాడ్జ్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రీశైలంలో రూ. 83 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు . సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ అమరావతిలో రూ. 117 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు . మైరా బే వ్యూ రిసార్ట్స్ కొత్తవలసలో కన్వెన్షన్ సెంటర్ కు రూ. 256 కోట్ల పెట్టుబడి ఎస్వీఎస్ కనస్ట్రక్షన్స్ కాకినాడ లో రూ. 87 కోట్ల పెట్టుబడి, .రైడన్ ఇనోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ డేటా సెంటర్ ఏర్పాటుకు రూ. 87,520 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు. ఇమాజినేటివ్ టెక్నో సొల్యూషన్స్ ఇండియా విశాఖ కాపులుప్పాడ లో ఐటీ లాజిస్టిక్స్ రూ. 140 కోట్ల పెట్టుబడి, 2600 మందికి ఉద్యోగాలు శాన్వీరా ఇండస్ట్రీస్ లిమిటెడ్ అనకాపల్లిలో అడ్వాన్స్డ్ కార్బన్ కాంప్లెక్స్ రూ. 2600 కోట్ల పెట్టుబడి, 800 మందికి ఉద్యోగాలు శ్రీ సిమెంట్ లిమిటెడ్, పలనాడులో సిమెంట్ ఫ్యాక్టరీ విస్తరణ రూ. 2260 కోట్ల పెట్టుబడి, 350 మందికి ఉద్యోగాలు .రేమండ్, జేకే మైనీ ప్రెసిషన్ టెక్నాలజీ అనంతపురంలో ఏరో స్పేస్ ఆటోమోటివ్ కాంపోనెంట్ రూ. 430 కోట్ల పెట్టుబడి, 4,096 మందికి ఉద్యోగాలు రేమాండ్ జేకే మైనీ గ్లోబల్ ఎరోస్పేస్ లిమిటెడ్, అనంతపురంలో ఏరోస్పేస్ కాంపోనెంట్లు రూ. 510 కోట్ల పెట్టుబడి, 1400 మందికి ఉద్యోగాలు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్, ప్రకాశం జిల్లా దొనకొండ వద్ద రూ. 1200 కోట్ల పెట్టుబడి, 1400 మందికి ఉద్యోగాలు. అలీప్ ఓర్వకల్లు వద్ద మహిళా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కోసం రూ. 36.25 కోట్ల పెట్టుబడి, 3000 మందికి ఉద్యోగాలు . అవంతీ వేర్ హౌసింగ్ సర్వీసెస్ విశాఖలో గుర్రమ్ పాలెం, రూ. 319 కోట్ల పెట్టుబడి .అస్సెల్ ఈఎస్ జీ కర్నూలు జిల్లా క ృష?గిరిలో రూ. 300 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు ఫెయిర్ ఎక్స్ పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ మల్లవెల్లి లో మెగా ఫుడ్ పార్క్ కోర్ ప్రాసెసింగ్ సెంటర్ జెఎస్ డబ్ల్యూ ఇండస్ట్రియల్ పార్క్, విజయనగరంలో ప్రైవేట్ మెగా ఇండస్ట్రియల్ పార్క్, రూ. 531 కోట్ల పెట్టుబడి, 45000 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.



# ఆర్టీసీ అద్దె బస్సుల డ్రైవర్ల సమ్మెపై మంత్రి మండిపల్లి ఆరా



**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 8 పల్లె వెలుగు** సమ్మెపై బుధవారం రాష్ట్ర రవాణా శాఖమంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరా తీశారు ఆర్టీసీ అధికారులను వివరణ కోరారు. ఊరులో ఆళ్లగడ్డ డిపో డ్రైవర్ పై దాడిని తీవ్రంగా ఖండించారు విధి నిర్వహణలో సిబ్బందిపై దాడులు జరగడం శోచనీయం ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బస్సు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com